విశాలాంధ్ర

ప్రకాశం బాపట్ల

సోమవారం 02 సెప్టెంబర్ 2024 8 పేజీలు

రేపల్లె మండలం పరిసర ప్రాంతాల్లో
ఆదివారం నీటమునిగిన పంట పొలాలు

వీడని వర్షం

- భయంతో వణుకుతున్న తీరప్రాంత వాసులు
- సహాయ చర్యలు ముమ్మరం చేసిన ప్రభుత్వ యంత్రాంగం
- సురక్షిత ప్రాంతలకు తరలింపు
- పాఠశాలలకు సెలవు ప్రకటన

విశాలాంధ్ర బ్యూరో – బాపట్ల :
బంగాళఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో శుక్రవారం నుంచి మొదలైన వర్షం ఎడతెరిపి లేకుండా కురుస్తూనే ఉంది. దీంతో జిల్లా వ్యాప్తంగా జనజీవనం అస్తవ్యస్థంగా మారింది. జిల్లాలోని లోతట్టు ప్రాంత ప్రజలు భయంతో బిక్కు బిక్కుమంటూ కాలం గడుపుతున్నారు. జిల్లాలో ఉన్న కాలువలు, వాగులు వంకలు వర్షం నీటితో పొంగిపొర్లుతున్నాయి. వర్షాల దాటికి జిల్లాలోని పట్టణాలు పల్లెల్లో మురుగు కాలువలు నిండి పలు చోట్ల రోడ్లపై మోకాళ్ల లోతు నీళ్ల ఉన్న పరిస్థితి నెలకొంది. తీర ప్రాంత మండలాల్లో కొన్ని చోట్ల ఇళ్లల్లోకి సైతం నీరు వెళ్లటంతో అధికారులు అప్రమత్తమై సురక్షిత ప్రాంతలకు తరలిస్తున్నారు.

– జిల్లాలో ప్రధానంగా సుమారు 70 వేల హెక్టార్లతో సాగులో ఉన్న వరి, వేరుశనగ, అరటి, పొగాకు, పసుపు పంటలు నీట మునిగటంతో కర్షకుల కంట కన్నీరు కారుతుంది. సాగుకాలువలకు సమయానికి నీరు కోటి ఆశలతో సాగు చేపట్టిన అన్నదాతల ఆశలను వర్షాలు ఆవిరి చేశాయి. విత్తన పైర్లతో పాటు వెద సాగు చేపట్టిన రైతులను వర్షాలు అతలాకుతలం చేశాయి. పొలాల్లో ఉన్న నీరు బయటకు పోయే మార్గం లేక దిక్కుతోచని పరిస్థితుల్లో కాలాన్ని దాటేస్తున్నారు. ఒక్క బాపట్ల నియోజకవర్గంలో సుమారు 23 వేల హెక్టార్లలో పైర్లు వరద ముంపులోనే ఉన్నాయి.

– జిల్లాలోని పర్చూరు, నల్లమడ వాగులు తీవ్ర ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. అదేవిధంగా తుంగభద్ర, పేరలి డ్రైన్, వేటపాలెం స్రైయిట్ కట్, భట్టిప్రోలు డ్రైన్లలో వరద నీరు ఉధృతంగా ప్రవహిస్తుంది. పలు చోట్ల కాలువలు చెరువులకు గండ్లు పడటంతో నీరు పోలాల్లోకి చేరుతుంది. రైతులు ఇసుక బస్తాలతో కట్టలు వేసే ప్రయత్నం చేసిన నీటి ప్రవాహానికి కట్టలు నిలవటం లేదు.

– జిల్లా కలెక్టర్ వెంకటమురళి, ఎస్పీ తుషార్ డూడీ జిల్లాలోని ప్రమాదకర ప్రదేశాలు పర్యటించి సహాయ చర్యలు చేపట్టేలా అధికారులు ఆదేశాలు చేశారు. ఇప్పటికే లంక గ్రామాల్లో పలువురిని సురక్షిత ప్రాంతాలకు తరలించారు. ఎగువ నుంచి దిగువకు వరద నీరు అధికంగా చేరుతుండటంతో అధికార యంత్రాంగం సహాయ చర్యలకు సిద్ధమైయ్యాయి. ప్రజలకు కావాల్సిన నిత్యావసర సరుకులు, నివాసానికి ఏర్పాట్లు చేశారు. సోమవారం జిల్లాలో పాఠశాలలకు సెలవు ప్రకటించారు.

బాపట్ల పరిసర గ్రామాల్లో..

రేపల్లెలో వరద ఉధృతి

చీరాల రూరల్‌లో..

రూ.20 వేలు సాగుసాయం అందించాలి

ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కే వీరారెడ్డి

విశాలాంధ్ర-ఒంగోలు : రాష్ట్రంలోని ప్రతి రైతుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఇచ్చిన హామీ మేరకు రూ.20 వేలు సాగు సాయి మందించాలని ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.వీరారెడ్డి డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం కోర్కెల దినంలో భాగంగా ప్రకాశం జిల్లా సింగరాయకొండ మండలం కలికివాయ గ్రామంలో ఆదివారం రైతు సంఘం జెండాను రైతు సంఘం నాయకులు కాట్రగడ్డ నరసింగరావు ఎగురవేశారు. ఈ సందర్భంగా వీరారెడ్డి మాట్లాడుతూ వ్యవసాయ సీజన్ ప్రారంభమైనందున రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల హామీగా ప్రకటించిన సాగుసాయం 20,000 రైతులకు ఇవ్వాలని

కోరారు. ప్రభుత్వ విధానాల కారణంగా మన రాష్ట్రంలో ప్రతి రైతు 2.45 లక్షల రూపాయల రుణభారంతో ఉన్నారు. దేశంలో ఆత్మహత్యల లో మన రాష్ట్రం మూడో స్థానంలో ఉన్నది. వీరిలో మిగతా 2 లో ...

నిత్యావసర వస్తువుల ధరలు తగ్గించాలి

- 6న కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా
- 2 నుంచి 5వ తేదీ వరకు ప్రచార ఆందోళన
- సీపీఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ

విశాలాంధ్ర-ఒంగోలు :
నిత్యవసర వస్తువుల ధరలు పెంపునకు వ్యతిరేకంగా సమరానికి సిద్ధం కావాలని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ పిలుపునిచ్చారు. ఆదివారం సీపీఐ ఒంగోలు నగర్ సమితి స్థానిక మల్లయ్య లింగం భవనంలో సీనియర్ నాయకులు ఎస్డి సర్దార్ అధ్యక్షతన సమితి సమావేశం జరిగింది. ఈ

సందర్భంగా ఎం నారాయణ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం గత రెండుసార్లు అనేక తప్పుడు వాగ్దానాలు చేసి అధికారంలోకి వచ్చి ప్రభుత్వ రంగ సంస్థలు కారు చౌకగా కార్పొరేట్ బహుళ జాత సంస్థలకు కట్టబెట్టడానికి పూనుకుందని, కార్మిక చట్టాలు, రైతు చట్టాలు వివిధ అనేక మిగతా 2 లో ...

రూ.20 వేలు సాగు సాయం అందించాలి

(మొదటిపేజీ తరువాయి)

అత్యధికులు పేద రైతులు, కౌలు రైతులే. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రకటించిన మద్దతు ధరలు అశాస్త్రీయంగా ఉన్నాయి. కనీసం మద్దతు ధరలకు కూడా రైతులు తమ ఉత్పత్తులను అమ్ముకోలేక పోతున్నారు. తెలంగాణ ప్రభుత్వ తరహాలో ప్రతి రైతుకు ఎకరాకు ఇరవై వేల రూపాయలు సాగుసాయం అందించాలి రెండు ఎకరాల వరకు సాగు చేస్తున్న ప్రతి రైతుకు 20వేల వరకు సాగు సాయం ఇవ్వాలి. స్వామినాథను కమిషన్ సిఫారసుల ప్రకారం సి 2 ప్లస్ ఫిఫ్టీ అమలు చేయాలి, రైతుల,కౌలు రైతుల అన్ని రకాల పంట రుణాలను రెండు లక్షల రూపాయల వరకు మాఫీ చేయాలి, కేరళ తరహా రుణ విమోచన చట్టం తేవాలి, పెరుగుతున్న వ్యవసాయ ఉత్పత్తులు ఖర్చులను దృష్టిలో పెట్టుకొని అన్ని రకాల విత్తనాలు ఎరువులు, పురుగు మందులు, ఉపకరణాలను 90శాతం సబ్సిడీతో అందించాలి, 50 సంవత్సరాల పైబడిన రైతులు, కౌవులు రైతులకు ప్రతినెల పది వేల రూపాయలు పింఛన్ అందించాలి. వ్యవసాయ విద్యుత్ మోటార్లకు మీటర్లు బిగించాలనే ఆలోచనను ఉపవాసరించుకొని ఉచిత విద్యను కొనసాగించాలి, గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయానికి అనుసంధానం చేయాలి, భూ యజమానికి సంభందం లేకుండానే కౌలు రైతులకు గుర్తింపు కార్డులు జారీ చేయాలి అని అన్నారు. సంక్షోభంలో ఉన్న రైత్తన్నలను ఆదు కోవాలని అన్నారు. సహకార రంగంలో పాల కేంద్రాలను, ఒంగోలు డైయిరిని ప్రారంభించి పాడి రైతులను ఆదుకోవాలని అన్నారు.మన జిల్లాలో ఉన్న అన్ని నీటి ప్రాజెక్టు లకు నిధులు కేటాయించి పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు నాయకులు భాస్కర్, కోటిరెడ్డి, యల్ల మందరెడ్డి, మాల కొండారెడ్డి, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

నిత్యావసర వస్తువుల ధరలు తగ్గించాలి

(మొదటిపేజీ తరువాయి)

ప్రజావ్యతిరేక కార్యక్రమాలు చేపట్టిందని దుయ్యబట్టారు. మూడవసారి అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం నిత్యవసర వస్తువుల ధరలు తగ్గిస్తానని, ప్రజా పంపిణీ సక్రమంగా అమలు చేస్తానని అనేక అబద్ధపు హామీలు ఇచ్చి నెరవేర్చక పోగా 2014 గద్దెనెక్కినప్పుడు వంట గ్యాస్ సిలిండర్ ధర 400 ఉండగా నేడు 950 కి చేరింది. నిత్యపసర పస్తుపులు ధరలు దాదాపు 200 శాతం పెరిగాయి అన్నారు. కిలోబియ్యం 70 రూపాయలు, కందిపప్పు 210, వేరుశనగ నూనె 220 పెరిగాయని పెరిగిన ధరలతో సామాన్య ప్రజలు పేద వర్గాలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన చెందారు. బియ్యం, పప్పులు, నూనెలు, కూరగాయలు, ఆకుకూరలు ధరలుకూడా పెరిగాయన్నారు. హెూల్సేల్ వ్యాపారులు అక్రమంగా నిల్వ ఉంచి అక్రమ కొరత సృష్టించి దళారీ వ్యవస్థ దోచుకుంటుందని ఇప్పటికైనా ప్రజా పంపిణీ వ్యవస్థ సక్రంగా అమలుపరిచి ప్రజలకి కొనుగోలుకు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు. కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో రెండో తేదీ నుంచి ఐదో తేదీ వరకు పెరిగిన నిత్యవసర వస్తువులు ధరల పైన ప్రచార ఆందోళన కార్యక్రమం నిర్వహించాలని ఆరవ తేదీన జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద జరుగు ధర్నాలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. సిపిఐ ఒంగోలు నగర కార్యదర్శి పివిఆర్ చౌదరి మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు పరచుకొనేందుకుప్రజా పోరాటాలకు సిద్ధం కావాలని అన్నారు. కాలువలు పూడిక తీయాలని శివారు కాలనీల్లో మౌలిక వసతులు కల్పించాలని నగర విస్తీర్ణాన్ని సరిపడా పారిశుద్ధ కార్మికులను పెంచాలని కోరారు. లోతట్టు ప్రాంతాల్లో పేరుకుపోయిన చెత్తను తొలగించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో పార్టీ నిర్మాణం శాఖల పట్టిషిత కు కృషి చేయాలని, ప్రజా సంఘాలను నిర్మించాలని, వివిధ డివిజన్లలో స్థానిక సమస్యల పైన పార్టీ క్యాడర్ జాగురతతో ఉండాలని ఈ నెల 3,4,5 తేదీలలో విజయవాడలో జరుగు యువజన శిక్షణా తరగతులకు యువకార్యకర్తలు హాజరు కావాలని, పార్టీ శత జయింత్సోవాల సందర్భంగా ఒంగోలులో అమరవీరుల స్థూపం నిర్మించాలని తీర్మానించారు. ఈ సమావేశంలో పార్టీ సీనియర్ నాయకులు కారుమూడీ నాగేశ్వరరావు, బోడపాటి సుబ్బారావు, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తకోట వెంకటేశ్వర్లు యిస్తర్ల నరసింహ, సిహెచ్ వెంకటేశ్వర్లు, బొడ్డపాటి సుబ్బారావు, ఎస్.కె రవూఫ్, కల్లూరు లక్ష్మీ య్య, బూదూరి హరికృష్ణ, కైలా అజయ్, సున్నం రవిచంద్ర, పివి కృష్ణరావు, సూదన గుంట శ్రీనివాసరావు, పాటిబండ్ల సిద్దయ్య, సుధాకర్, సుందరం సయ్యద్ సలార్ తదితరులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలి

కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా

విశాలాంధ్ర-ఒంగోలు : తుఫాన్ నేపథ్యంలో జిల్లాలో కురిసిన భారీ వర్షాల కారణంగా పురపాలక సంఘాల్లో, గ్రామాల్లో పారిశుద్ధ ఏర్పాట్లు పటిష్టంగా చేపట్టాలని, తాగునీరు ఎక్కడా కలుషితం కాకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా అధికారులను ఆదేశించారు. ఆదివారం జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా, రెవెన్యూ, పంచాయతీరాజ్, పురపాలక, విద్యుత్తు, ఆర్డబ్ల్యూఎస్, ఇరిగేషన్, వ్యవసాయ శాఖ తదితర శాఖల అధికారులతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించి జిల్లాలో భారీ వర్షాలు కురిసిన నేపథ్యంలో పారిశుద్ధ్య ఏర్పాట్లు, వైద్య ఆరోగ్య చర్యలు తదితర ముందస్తు చర్యలపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పట్టణాలు గ్రామాల్లో పారిశుద్ధ్య ఏర్పాట్లు పటిష్టంగా చేపట్టాలని ఎక్కడ వర్షపు నీరు నిల్వ లేకుండా ఏర్పాట్లు పటిష్టంగా చేపట్టాలని పంచాయతీరాజ్, మున్సిపల్ శాఖ అధికారులను ఆదేశించారు. జిల్లాలో కురిసిన వర్షాల కారణంగా ఎక్కడ త్రాగునీరు కలుషితం కాకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆర్డబ్ల్యూఎస్ అధికారులు ఆదేశించారు. ముఖ్యంగా త్రాగునీటి సరఫరాలో అంతరాయం లేకుండా ప్రజలు ఇబ్బంది పడకుండా చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామాల్లో, పురపాలక సంఘాల్లో పారిశుద్ధ్య ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు. జిల్లాలో అవసరమైన మేరకు మెడికల్ క్యాంపులు నిర్వహించడంతో పాటు ఫీవర్ సర్వే చేపట్టాలని, అలాగే అవసరమైన మందులను కూడా సిద్ధంగా ఉంచుకోవాలని జిల్లా కలెక్టర్ వైద్య ఆరోగ్య శాఖ అధికారులను ఆదేశించారు. విద్యుత్ అంతరాయం లేకుండా తీసుకోవాలని జిల్లా కలెక్టరు, విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా సైడ్ డ్రెయిన్స్, మురికి కాలువలలో పూడికతీత పనులు యుద్ధ పాతిపదికన చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో ఎక్కడైనా వాగులు పొంగి రోడ్ల పై ప్రవహిస్తుంటే అక్కడ బందోబస్తు ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్, అధికారులను ఆదేశించారు. రానున్న రెండు రోజుల్లో జిల్లా అధికారులు అప్రమత్తంగా ఉంటూ పారిశుద్ధ్య ఏర్పాట్లు తో పాటు త్రాగునీరు ఇబ్బందులు లేకుండా పటిష్టమైన చర్యలు చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ టెలి కాన్ఫరెన్స్ లో జాయింట్ కలెక్టర్ శ్రీ ఆర్. గోపాల క్రిష్ణ, జిల్లా అధికారులు, తహసీల్దార్లు, ఎంపిడిఓ లు తదితరులు పాల్గొన్నారు.

నీటమునిగిన వరిపొలాలు - రైతుల ఆశలు గల్లంతు

- కాలువ కట్టలు తెగి పొలాల్లోకి వరద నీరు
- 40 వేల ఎకరాల్లో పంట నష్టం
- ఆందోళన చెందుతున్న రైతులు

విశాలాంధ్ర - రేపల్లె : డెల్టా తీరంలో గత మూడు రోజుల నుండి కురుస్తున్న భారీ వర్షాల కారణంగా వరి పొలాల్లో పూర్తిగా నీరు నిలిచి సముద్రాన్ని తలపించే రీతిలో ఉన్నాయి. దీంతో డెల్టా తీరంలో రైతులకు అపార నష్టం కలిగింది. రేపల్లె డివిజన్లోని రేపల్లె మండలం, చెరుకుపల్లి, నగరం, నిజాంపట్నం మండలాల్లో వేలాది ఎకరాల్లో వేసిన వరి నాట్లు వేశారు. లోతట్టు మాగాణి పొలాలు పూర్తిగా భారీ వర్షాల కారణంగా వరి పొలాలు నీటిలో మునిగాయి ఉన్నాయి. నాట్లు వేసిన పొలాలు నీట మునిగి చెరువులల తలపిస్తున్నాయి. ఈ వర్షం ఇంకా రెండు రోజులు కురిస్తే రైతులు వేసిన పంటలు అన్నీ మునిగి పోతాయని రైతులు ఆవేదన చెందుతున్నారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభం కావడంతో రైతులు పొలాల్లో ఎద పెట్టడం, వరి నారుమళ్లు పోయడం ప్రారంభించారు. శుక్రవారం రాత్రి నుండి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షంతో వర్షంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వర్షం వల్ల ఎదపెట్టిన పొలాలలో నీరు నిలిచి ముంపుకు గురయ్యాయని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నారుమడుల్లో నిలిచిన వర్షపు నీరు వల్ల వరి నారుమళ్ళు కుళ్ళిపోతాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నీటిని బయటకు పంపించి తాము వేసిన వరి నాట్లను, నారుమళ్ళను కాపాడుకునేందుకు రైతులు ప్రయత్నం చేస్తున్నారు. రేపల్లె ప్రాంతంలో అత్యధికంగా 81.8.మిల్లి మీటర్ల వర్షపాతం నమోదయింది. ఒక్క రేపల్లె మండలంలోనే అత్యధికంగా వర్షపాతం నమోదయింది. లంక గ్రామాలలో ఆకుకూరలు, కూరగాయలు, పసుపు, కంద, అరటి తోటలలో కూడా వర్షపునీరు నిలిచింది. శనివారం ఉదయం నుంచి కూడా భారీ వర్షాలు కురుస్తున్నాయి. దీంతో రేపల్లె డివిజన్లో భారీ వర్షాల కారణంగా సుమారు 40 వేల ఎకరాలు మేర వరి నాట్లు ముంపు గురయ్యాయని వ్యవసాయ అధికారి విజయబాబు తెలిపారు. పెనుగాలులకు చెట్లు విరిగిపడ్డాయి, రేపల్లె లక్ష్మీ టాకీస్ ఓల్డ్ టౌన్ శ్రీకృష్ణ టాకీస్ సెంటర్లో రాజకీయ నాయ కుల ఫ్లెక్సీలు విరిగి రోడ్లపై పడ్డాయి. భారీ వర్షాలకు తోడు పెనుగాలులు సంభ వించటంతో శనివారం, ఆదివారం విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడటంతో విద్యుత్ వినియోగదారులు పలు సమస్యలకు గురయ్యారు.

జనజీవనం అస్తవ్యస్తం

విశాలాంధ్ర - చీరాల రూరల్ : గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో చీరాలలో జనజీవనం అస్తవ్యస్తమైంది. రహదారులన్నీ నీటితో నిండి చెరువులను తలపిస్తున్నాయి. ప్రజలు ఇండ్లనుండి బయటకు రాకుండా జాగ్రత్తలు పాటిస్తూ ఇండ్ల లోనే ఉంటున్నారు. వీధి వ్యాపారులు, చిరు వర్తకులు వ్యాపారాలు లేక ఇబ్బందులు పడుతున్నారు. పెద్ద వర్తకులు, దుకాణదారులు షాపులను తెరవడం లేదు. విద్యుత్తుకు తీవ్ర అంతరాయం ఏర్పడుతున్నది. వర్షంతో పాటు గాలి తోడవడంతో విద్యుత్తు సరఫరాకు అంతరాయం ఏర్పడుతున్నది. విద్యాసంస్థలకు ముందు జాగ్రత్తగా సెలవు ప్రకటించారు. విజయవాడ, గుంటూరు పట్టణాలకు వరద ముంచెత్తడంతో బస్సు సర్వీసులు నిలిపి వేశారు. దక్షిణ మధ్య రైల్వే 30 రైలు బండ్లను రద్దు చేయడంతో రైళ్లు లేక ప్రజలు అవస్థలు పడ్డారు. దుకాణాలు తెరవక పోవడంతో నిత్యావసర వస్తువుల కోసం ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. వ్యాపారాలు లేక పండ్ల వర్తకులు, కూరగాయల వ్యాపారులు, తోపుడు బండ్ల వర్తకులు ఇబ్బందులు పడుతున్నారు. మెట్ట పంటలకు వర్షం అవసరం కావడంతో ఇప్పుడు కురుస్తున్న వర్షాల పట్ల రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. అల్ప పీడన ప్రభావం కావడంతో మత్స్యకారులు వేటకు సముద్రం లోకి వెళ్లకుండా అధికారులు అవగాహన కల్పించారు. లోతట్టు ప్రాంతాల నుండి సురక్షిత ప్రాంతాలకు ప్రజలను తరలించేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు బయటకు రాలేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. వర్షం ఎప్పుడు తెరిపిస్తోందోనని ప్రజలు ఎదురు చూస్తున్నారు.

- జాగ్రత్తలు తీసుకోవాలి

భారీ వర్షం కురుస్తున్న ప్రస్తుత తరుణంలో ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని చీరాల తహశీల్దార్ కె గోపీకృష్ణ అన్నారు. శిధిల భవనాల వద్ద, చెట్ల క్రింద ఉండరాదన్నారు. లోతట్టు ప్రాంతాల వారు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. విద్యుత్ స్తంభాలను తాకరాదని, విద్యుత్ తీగలకు దూరంగా ఉండాలన్నారు.

పేకాట శిబిరంపై పోలీసుల దాడి

విశాలాంధ్ర-బేస్తవారిపేట : బేస్తవారిపేట పట్టణంలోని ఓ పేకాట స్థావరంపై ఆదివారం ఎస్ఐ రవీంద్రారెడ్డి సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా పేకాట ఆడుతున్న 9 మందిని అదుపులోకి తీసుకుని, వారి వద్ద నుండి 4310 రూపాయల నగదును స్వాధీనం చేసుకున్నారు. ఈ దాడుల్లో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

భారీగా మద్యం పట్టివేత

విశాలాంధ్ర-బేస్తవారిపేట : మండలంలోని చెట్టిచెర్ల వద్ద ఆదివారం అక్రమంగా మద్యం తరలిస్తున్న ఇద్దరిని ఎస్సై రవీంద్రారెడ్డి అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుండి 210 క్వాటర్ల మద్యం బాటిల్లు, 12 బీరు సీసాలను స్వాధీనం చేసుకున్నారు. అక్రమంగా మద్యం తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై రవీంద్రారెడ్డి తెలిపారు.

రోటరీ ఆధ్వర్యంలో రక్తదానం

విశాలాంధ్ర-అద్దంకి : పట్టణానికి చెందిన వ్యాయామ ఉపాధ్యాయుడు ముద్దన విష్ణుప్రసాద్ బైపాస్ సర్జరీ నిమిత్తం విజయవాడ మణిపాల్ హాస్పిటల్ నందు చేరగా సర్జరీ చేయడానికి రోగికి ఎ.బి పాజిటివ్ రక్తం అత్యవసరమని వైద్యులు సూచించడంతో రోగి బంధువులు రోటరీ కార్యదర్శి బ్లడ్ డొనేషన్ చైర్మన్ చుండూరి మురళీసుధాకరరావును సంప్రదించారు. మురళీసుధాకరరావు ప్రోత్సాహంతో అతని మిత్రులు శివారెడ్డి, తంతచెన్ను పల్లివాసు, ప్రసన్నలు ఆదివారం రక్తదానం చేశారు. ఆపదసమయంలో రోగికి రక్తదానం చేసిన దాతలను రోటరీ అధ్యక్షులు చప్పిడి వీరయ్య అభినందించారు. అద్దంకిలో ఇప్పటి వరకు 128 మందికి రక్తదానం చేసినట్లు బ్లడ్ డొనేషన్ చైర్మన్ చుండూరి మురళీ సుధాకరరావు తెలిపారు.

ప్రతి రైతుకు సాయం అందించండి

విశాలాంధ్ర-పొన్నలూరు : ఆంధ్రప్రదేశ్ రైతు సంఘము కోర్కెల దినంలో భాగంగా ప్రకాశం జిల్లా పొన్నలూరు మండలం చవటపాలెం6 గ్రామంలో ఆదివారం రైతు సంఘం జెండాను రైతు సంఘం నాయకులు కాట్రగడ్డ నరసింగరావు ఎగురవేశారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కె వీరారెడ్డి మాట్లాడుతూ వ్యవసాయ సీజన్ ప్రారంభమైనందున రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల హామీగా ప్రకటించిన సాగుసాయం 20,000 రైతులకు ఇవ్వాలని కోరారు. ప్రభుత్వ విధానాల కారణంగా మన రాష్ట్రంలో ప్రతి రైతు 2.45 లక్షల రూపాయల రుణభారంతో ఉన్నారు. దేశంలో ఆత్మహత్యలలో మన రాష్ట్రం మూడో స్థానంలో ఉన్నది. వీరిలో అత్యధికులు పేద రైతులు, కౌలు రైతులే. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రకటించిన మద్దతు ధరలు అశాస్త్రీయంగా ఉన్నాయి. కనీసం మద్దతు ధరలకు కూడా రైతులు తమ ఉత్పత్తులను అమ్ముకోలేక పోతున్నారు. తెలంగాణ ప్రభుత్వ తరహాలో ప్రతి రైతుకు ఎకరాకు ఇరవై వేల రూపాయలు సాగుసాయం అందించాలి. రెండు ఎకరాల వరకు సాగు చేస్తున్న ప్రతి రైతుకు 20వేల వరకు సాగు సాయం ఇవ్వాలి. స్వామినాథను కమిషన్ సిఫారసుల ప్రకారం సి 2 ప్లస్ ఫిఫ్టీ అమలు చేయాలి, రైతుల,కౌలు రైతుల అన్ని రకాల పంట రుణాలను రెండు లక్షల రూపాయల వరకు మాఫీ చేయాలి, కేరళ తరహా రుణ విమోచన చట్టం తేవాలి, పెరుగుతున్న వ్యవసాయ ఉత్పత్తులు ఖర్చులను దృష్టిలో పెట్టుకొని అన్ని రకాల విత్తనాలు ఎరువులు, పురుగుమందులు, ఉపకరణాలను 90శాతం సబ్సిడీతో అందించాలి, 50 సంవత్సరాల పైబడిన రైతులు, కౌవులు రైతులకు ప్రతినెల పది వేల రూపాయలు పింఛన్ అందించాలి. వ్యవసాయ విద్యుత్ మోటార్లకు మీటర్లు బిగించాలనే ఆలోచనను ఉపవాసరించుకొని ఉచిత విద్యను కొనసాగించాలి, గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయానికి అనుసంధానం చేయాలి, భూ యజమానికి సంభందం లేకుండానే కౌలు రైతులకు గుర్తింపు కార్డులు జారీ చేయాలి అని అన్నారు. సంక్షోభంలో ఉన్న రైతన్నలను ఆదుకోవాలని అన్నారు. సహకార రంగంలో పాల కేంద్రాలను, ఒంగోలు డైయిరిని ప్రారంభించి పాడి రైతులను ఆదుకోవాలని అన్నారు.మన జిల్లాలో ఉన్న అన్ని నీటి ప్రాజెక్టు లకు నిధులు కేటాయించి పూర్తి చేయాలి. ఈ కార్యక్రమంలో రైతు నాయకులు ప్రసాదు, సీతయ్య, రమణయ్య, మాధవరావు, వీరన్నారాయణ, బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-కొనకనమిట్ల : రైతాంగ సమస్యలు పరిష్కరించే దిశగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చొరవ చూపాల్సిన అవసరం ఎంతైనా ఉందని

మార్కాపురం నియోజకవర్గఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ప్రధాన కార్యదర్శి పీవీ కొండయ్య అన్నారు. ఆదివారం మండల కేంద్రమైన కొనకనమిట్లలో రైతు డిమాండ్స్ డే సందర్భంగా ఏపీ రైతు సంఘం జెండాను ఆవిష్కరించి ఈ సందర్భంగా మాట్లాడారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించాలని, పంట సాగుకు సహాయం చేయాలని రైతులకు పింఛన్ సౌకర్యం కల్పించాలని, ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీ రైతు సంఘం అధ్యక్షులు ఎస్ వెంకటేశ్వర్లు, సిపిఐ మండల కార్యదర్శి కే కోటేశ్వరరావు, రైతు సంఘం నాయకులు సిహెచ్ సిద్దయ్య ,కొండా గురవయ్య, శివయ్య, శీను, బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

టంగుటూరు వాసికి అంతర్జాతీయ పురస్కారం

విశాలాంధ్ర-టంగుటూరు : టంగుటూరికి చెందిన డాక్టర్ సుదర్శన్ బాబుకు ప్రఖ్యాత అంతర్జాతీయ సంస్థ ఓల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ లండన్ వారు సర్టిఫికెట్ ఆఫ్ కమిట్మెంట్ అవార్డును ఆదివారం ప్రదానం చేశారు. న్యూ లైఫ్ చర్చి నందు ఓల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ సౌత్ రీజన్ జాయింట్ సెక్రెటరీ డాక్టర్ పుల్లాజీ ఇలియాజర్ అవార్డును బహికరించారు. ఈ సందర్భంగా రెవరెండ్ డాక్టర్ సుదర్శన్ మాట్లాడుతూ సమాజమే వేదికగా సేవా పరిచర్యను చేసినందుకు ఈ అవార్డు అందుకోవడం సంతోషంగా ఉందని తెలిపారు తనకు ఎల్లవేళలా సహాయ సహకారాలు అందిస్తున్న కుటుంబ సభ్యులకు చర్చి సభ్యులకు స్థానికులకు కృతజ్ఞతలు తెలిపారు.

నాగరాజును పరామర్శించిన రాష్ట్ర నాయకులు

విశాలాంధ్ర-పుల్లలచెరువు : పుల్లలచెరువు పట్టణ తెలుగునాడు స్టూడెంట్స్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి వేముల నాగరాజు రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన సంఘటన వారం రోజులు కిందట జరిగింది. వారిని నరసరావుపేటలోని సాయి తిరుమల హాస్పిటల్ నందు చికిత్స పొందుతున్న నాగరాజును రాష్ట్ర విభిన్న ప్రతిభావంతుల మరియు వయోవృద్ధుల సహాయ సంస్థ మాజీ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు పరామర్శించారు.

బాబా మందిరంలో వెండి వస్తువుల అపహరణ

విశాలాంధ్ర-నాగులుప్పలపాడు : మండలలోని బి.నిడమానూరు గ్రామంలోని సాయిబాబా మందిరంలో శనివారం రాత్రి భారీ చోరి జరిగింది. ఇంచుమించు 18కిలోల వెండి వస్తువులు అపహరణకు గురయ్యాయి. శనివారం అర్ధరాత్రి దాటిన తర్వాత 2 గంటల సమయంలో ద్వారం తలుపులు పగలగొట్టి లోనికి ప్రవేశించిన దుండగులు, స్వామివారి సింహాసనాన్ని తీసుకెళ్లారు. అక్కడే ఉన్న మకరతోరణం, గొడుగు, ఇతర వస్తువులను తాకలేదు. దొంగలు కారులో వచ్చి చోరికి పాల్పడిన ఆనవాళ్లు ఉన్నట్లు పోలీసులు తెలిపారు. ఘటనా స్థలాన్ని సీఐ శ్రీకాంత్, ఎస్సై శ్రీకాంత్లు పరిశీలించారు. చోరీ కేసును త్వరగా ఛేదించాలని ఎస్పీ ఏ.ఆర్.దామోదర్ పోలీసులను ఆదేశించారు.

వర్షాలతో పొంగిన వాగులు

విశాలాంధ్ర-నాగులుప్పలపాడు : వాయుగుండం ప్రభావంతో కురిసిన వర్షాలకు మండలంలోని పలు గ్రామాలకు రాకపోకలు నిలిచాయి. కొత్తకోట వద్ద వాగు పొంగడంతో తిమ్మనపాలెం- నాగులుప్పలపాడు మధ్య రాక పోకలు నిలిచాయి. అమ్మనబ్రోలు-ఉలిచి మధ్య చెక్ డ్యాంపై రాక పోకలను అధికారులు నిలిపి వేశారు. ఇక తాగునీటి చెరువులోనూ ఒక మోస్తారుగా నీరు చేరింది. ప్రస్తుత వర్షాలకు పొలాలు పదునెక్కడంతో వ్యవసాయ పనులకు రైతులు సిద్ధం అవుతున్నారు.

వీఆర్వోలు అందుబాటులో ఉండాలి

విశాలాంధ్ర-పుల్లలచెరువు : తుఫాన్ ప్రభావంతో పడుతున్న వర్షాలకు గ్రామాల్లో పనిచేస్తున్న వీఆర్వోలు అప్రమత్తంగా ఉండాలని తహసీల్దార్ నయీమ్ అహ్మద్ సూచించారు. ఆయన మాట్లాడుతూ తుఫాన్ ప్రభావంతో పడుతున్న వర్షాల కారణంగా గ్రామాల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ముఖ్యంగా పాత మిద్దెల్లో రాత్రి వేళ ఉండరాదని, వేరే ప్రాంతంలో ఉండాలన్నారు. నాన్పుడి వానలు పడుతున్నందున మట్టి మద్దెలు కూలే అవకాశం ఉందని, ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. వీఆర్వోలు కూడా గ్రామాల్లో ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూడాలన్నారు. ఏదైనా ముఖ్య సమాచారం ఉంటే వెంటనే తెలియజేయాల న్నారు. ప్రజల నుంచి ఫిర్యాదు రాకుండా చూసుకో వాలని సూచించారు.

గణేష్ మండపాలకు అనుమతి తప్పనిసరి

దర్శి ఎస్ఐ మురళి

విశాలాంధ్ర-దర్శి : గణేష్ మండపాల నిర్వహణకు అనుమతి తప్పనిసరి అని దర్శి ఎస్ఐ మురళి తెలిపారు. సింగిల్ విండో విధానంలో విద్యుత్ శాఖ అగ్నిమాపక శాఖ అధికారుల సమన్వయంతో ఎన్ఓసి పొందాలని అప్పుడే మండపాలు ఏర్పాటు చేసుకోవాలని ఆయన తెలిపారు. అనుమతి లేని మండపాలు శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

రక్తదాన శిబిరం

విశాలాంధ్ర-కొమరోలు : ఉపముఖ్యమంత్రి కొణిదెలపవన్ కళ్యాణ్ సెప్టెంబర్ రెండో తేదీన పుట్టినరోజు సందర్భంగా కొమరోలు బస్టాండ్ ఆవరణలో ఉదయం 10 గంటలనుండి సాయంత్రం ఐదు గంటల వరకు మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరుగుతుందని ఈ సందర్భముగా కొమరోలు మండలం పరిసరాల జనసేన సైనికులు మరియు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని స్వచ్ఛందంగా రక్తదానం శిబిరాన్ని విజయవంతం చేయ వలసిందిగా జనసేన నాయకులు జి.నారాయణ మల్లికార్జున నాగరాజు చల్లా అశోక్ రెడ్డిలు ఒక ప్రకటన తెలిపారు.

పోలీస్ స్టేషన్లో సీఐ ఆకస్మిక తనిఖీ

విశాలాంధ్ర - టంగుటూరు : స్థానిక టంగుటూరు పోలీస్ స్టేషన్లో ఆదివారం సింగరాయకొండ సిఐ సిహెచ్ హజరత్ అయ్యా ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. పోలీస్ స్టేషన్లో నిర్వహిస్తున్న పలు రికార్డులు కేసు డైరీలను రిజిస్టర్లను పరిశీలించి రికార్డులను సక్రమంగా నిర్వహిస్తున్నారా లేదా అని క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం స్టేషన్ లోని సిబ్బందికి పలు సూచనలు చేశారు. సిబ్బంది యొక్క పనితీరును పరిశీలించారు, స్టేషన్ పరిధిలో పెండింగ్ కేసులన్నీ పూర్తి చేసి త్వరగా విచారణ జరిపి కోర్టుకు పంపాలని తెలిపారు. బాధితులతో మర్యాదగా ప్రవర్తించి నిష్పక్షపాతంగా విచారణ చేసి న్యాయం జరిగే విధంగా చూడాలని అన్నారు. ముఖ్యంగా గంజాయి పేకాట జూదం వంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారి పట్ల నిఘా పెట్టి అవాంఛనీయ సంఘటన జరగకుండా చూడాలన్నారు. దొంగతనాలు జరగకుండా పోలీస్ సిబ్బంది రాత్రిపూట పెట్రోలింగ్ చేయాలని సిబ్బందికి సూచించారు. సైబర్ నేరాల పట్ల ప్రజలలో అవగాహన కలిగేలా కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. ముఖ్యంగా వినాయక చవితి సందర్భంగా అనుమతులు లేని మండపాల మండపాలపై నిఘా పెట్టాలన్నారు. పండగ రద్దీ రీత్యా ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా తగిన ముందు జాగ్రత్తలు తీసుకోవాలని సిబ్బందికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టంగుటూరు ఎస్సై నాగమల్లేశ్వరరావు మరియు టంగుటూరు పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

బుల్లెట్ బాషా మృతికి సంతాపం

విశాలాంధ్ర-కొమరోలు : పట్టణంలోని డ్రీం రెస్టారెంట్ సమీపంలో జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో నల్లగుంట్ల గ్రామానికి చెందిన టీడీపీ యువ నాయకులు షేక్ మహమ్మద్ బాషా (బుల్లెట్ బాషా) తీవ్రంగా గాయపడి నంద్యాల శాంతిరామ్‌లో చికిత్స పొందుతూ మరణించారు. ఈ సంఘటనపై గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి తీవ్ర విచారం వ్యక్తం చేస్తూ వారి భౌతికకాయానికి పూలమాల వేసి నివాళు లు అర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు. వారితో పాటు మండల నాయకులు, స్థానిక నాయకులు నివాళులు అర్పించారు.

నంద్యాల శ్రీనివాసులుకి అభినందనలు

విశాలాంధ్ర-కొమరోలు : గవర్నమెంట్ జూనియర్ కాలేజీలో ప్రిన్సిపాల్‌గా విధులు నిర్వహిస్తూ పదవీ విరమణ పొందిన నంద్యాల శ్రీనివాసులుని గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి ముత్తుముల కళ్యాణ మండపంలో జరిగిన పదవీ విరమణ అభినందన సభకు ముఖ్య అతిథిగా పాల్గొని అభినందించారు. ఈ సందర్భంగా శ్రీనివాసులు విద్యా రంగంలో చేసిన కృషిని కొనియాడారు.ఈ కార్యక్రమంలో పలువురు ఉద్యోగులు, తెదేపా నాయకులు పాల్గొన్నారు.

కొండచిలువ కలకలం

విశాలాంధ్ర-రాచర్ల : మండలంలోని రామాపురం గ్రామంలో 12అడుగుల కొండచిలువ కలకలం రేపింది. ఒక రైతు ట్రాక్టర్‌కు చుట్టుకొని ఉన్న కొండచిలువను చూసి తీవ్ర భయాందోళన చెందిన స్థానిక రామాపురం ప్రజలు అటవీ శాఖ అధికారులకు సమాచారం అందించడంతో అటవీశాఖ అధికారులు సమాచారం అందుకున్న వెంటనే హుటాహుటిన వచ్చి కొండచిలువను పట్టుకొని అటవీ ప్రాంతంలో విడిచి పెట్టారు. రామాపురం గ్రామంలో చిన్నలు పెద్దలు గుంపులు గుంపులుగా చూడటానికి వచ్చారు. కొండచిలువ ఎలావుంటుదని అటవీ శాఖ అధికారులకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

'చదవటం నాకిష్టం'

విశాలాంధ్ర-టంగుటూరు : శాఖ గ్రంథాలయం టంగుటూరు ఆధ్వర్యంలో ఆదివారం చదవడం నాకిష్టం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టంగుటూరు జూనియర్ కళాశాలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు. గ్రంథాలయంలోని అందుబాటులో ఉన్న పలు రకాల గ్రంథాలను పుస్తకాలను విద్యార్థులు ఆసక్తితో పరిశీలించారు. తమకి ఇష్టమైన చారిత్రాత్మకమైన పుస్తకాలను చదివి అనుభవాలను తోటి విద్యార్థులతో పంచుకున్నారు. ఈ సందర్భంగా శాఖ గ్రంథాలయ నిర్వాహకులు గుమ్మడి వర్ధన్ రాజు మాట్లాడుతూ కళాశాల విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు అంతేకాకుండా ప్రతి ఒక్కరూ గ్రంథాలయంలో సభ్యత్వం తీసుకోవాలని కోరారు. పలు చారిత్రాత్మకమైన పుస్తకాలు అందుబాటులో ఉన్నాయి కావున గ్రామస్తులందరూ గ్రంథాలయ సేవలను వినియోగించుకోవాలని కోరారు.

పొంగి పొర్లిన వాగులు

- రాకపోకలకు అంతరాయం
- తీగలేరు వాగు ఉధృతిని పరిశీలించిన ఎరిక్షన్ బాబు

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : చిన్నదోర్నాల గ్రామంలోని తీగలేరు వాగును యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు ఆదివారం సాయంత్రం పరిశీలించారు. రాకపోకలకు స్తంభించాయని తహసీల్దార్ తెలిపారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, వాగును ఎవరు దాటకుండా చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరారు. 24 గంటలు అధికారులు పర్యవేక్షణ చేస్తుండాలని ఎరిక్షన్ బాబు అధికారులను కోరారు.బంగాళాఖాతంలో ఏర్పడిన అల్ప పీడన ప్రభావం వలన గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు మండలంలోని చెరువులు నిండి చెప్తా ల పై నీరు ప్రవహించడంతో రాకపోకలు స్తంభించాయి. మండలంలోని రైచర్లోపల్లి, గంటవానిపల్లి చిన్న దోర్నాల వాగులు పొంగి పొరడంతో ఉదయం 7 గంటల నుండి జనల రాకపోకలు, స్తంభించాయి చిన్న దోర్నాల వాగు వద్ద. ఉన్న బ్రిడ్జిపై వీరు ప్రవహించడంతో ప్రభుత్వ యంత్రాంగం అప్రమత్తమై ఉదయం నుండి మార్కాపురం దోర్నాలకు రాకపోకలు నిలిచాయి. వాహనాలు కూడా రాకపోకలు ఆపి వేశారు. దోర్నాల పోలీస్ శాఖ వారు, మరియు రెవెన్యూ శాఖ వారు స్థానిక బ్రిడ్జి వద్ద చిన్నదోర్నాల ల బ్రిడ్జి వద్ద తాడు కట్టి వాహనాల రాకపోక లను, అటు పోలీస్ శాఖ వారు రెవిన్యూ శాఖ వారు, కట్టు దిట్ట మైన చర్యలు తీసుకున్నారు. వై చర్లపల్లి బ్రిడ్జి వద్ద జనాలు రాక పోకలు నిలిచి పోవడంతో దోర్నాల మండల టిడిపి నాయకు లు సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలించారు. సాయంత్రం వరకు కూడా అడవిలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు వీడు ఒక్కసారిగా ప్రవహించడంతో మండలంలో పలుచోట్ల ఇబ్బందులకు గురయ్యారు. దీంతో పోలీస్ శాఖ వారు రెవిన్యూ శాఖ వారు, చర్యలు తీసుకున్నారు.

పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

కేసన శంకరరావు

విశాలాంధ్ర - నిజాంపట్నం : బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో కురిసిన భారీ వర్షాలకు దెబ్బతిన్న వరి పంట పొలాల రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని ఏపీ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేసన శంకరరావు కోరారు.ఆదివారం నిజాంపట్నంలో ఆయన మాట్లాడుతూ డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా లేకపోవడం వల్ల వరి పొలాల్లోని నీరు బయటకు వెళ్లకుండా వరినాట్లు మునిగిపోయాయన్నారు.వ్యవసాయ సీజన్‌కు ముందే డ్రైనేజీలను సక్రమంగా మరమ్మతులు చేసినట్లయితే ఇంతటి దుస్థితి ఏర్పడేది కాదన్నారు. వర్షానికి ముందు దాకా సాగునీరు అందక వేలది రూపాయలు వెచ్చించి డీజిల్ ఇంజన్ల సహాయంతో వరినాట్లు వేసుకున్న రైతులు ఈ భారీ వర్షాల కారణంగా తీవ్రంగా నష్టపోయారన్నారు.రైతులకు ఆరంభంలోనే ఎదురు దెబ్బ తగిలిందని, ప్రకృతి విలయ తాండవం కారణంగా రైతులు ప్రతిసారి దెబ్బతింటూనే ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు.60 శాతం పైచిలుకు వరి నాట్లు ఇప్పటికీ పూర్తయ్యాయని ఇంకా 40 శాతం నారు మళ్ళు దశలోనే ఉన్నాయన్నారు. నాలుగు రోజుల నుంచి నీరు నిలువ ఉంటే నారుమళ్ళు పూర్తిగా కుళ్లిపోతాయని, వరి నాట్లు వేసిన పొలాలు పూర్తిగా దెబ్బతింటాయన్నారు. ముంపుకు గురైన వరి పంట పొలాలను మంత్రి అనగాని సత్యప్రసాద్ పరిశీలించి ప్రభుత్వం ద్వారా రైతులను ఆదుకునే విధంగా సహాయ, సహకారాలు అందించాలని కేసన విజ్ఞప్తి చేశారు.రైతులకు వెంటనే సహాయ సహకారాలు అందించి, సబ్సిడీపై ఎరువులు అందించాలన్నారు.

పొంగిపొర్లుతున్న వాగులు

విశాలాంధ్ర - యద్దనపూడి : బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో గత మూడు రోజుల నుంచి కురుస్తున్న భారీ వర్షాలకు యద్దనపూడి, పోలూరు గ్రామాల వాగులు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి . యద్దనపూడి, చిలుకూరు వారి పాలెం, వింజనంపాడు, పోలూరు, గ్రామాల మధ్య రాకపోకలు అంతరాయం ఏర్పడింది. పోలూరు, యద్దనపూడి, గ్రామాల వద్ద వాగు బ్రిడ్జిపై ఐదు అడుగుల మేర ప్రవహించింది. పంట పొలాలు నీటి మునిగాయి.

రాతి ముఖమండపం నిర్మాణానికి విరాళం

విశాలాంధ్ర-అద్దంకి : ప్రసిద్ధి పుణ్యక్షేత్రం సింగరకొండ శ్రీప్రసన్నాంజ నేయస్వామి దేవస్థానం నందు నూతనంగా నిర్మిస్తున్న రాతి ముఖమండపం నిర్మాణానికి మండలంలోని కొంగపాడు గ్రామానికి చెందిన కమ్మ నాగేశ్వరరావు వెంకట సుజాత దంపతులు ఆదివారం రూ.100116 (లక్ష నూట పదహారు రూపాయలు) విరాళాన్ని దేవస్థానం జూనియర్ అసిస్టెంట్ పెద్దినేని శ్రీనివాసరావుకు అందజేశారు.

మినీ గోకులం షెడ్లకు దరఖాస్తు చేసుకోవాలి

పశువైద్యాధికారి నాగుల్ మీరా

విశాలాంధ్ర-పుల్లలచెరువు : మినీ గోకులం(పశువు) షెడ్లకు దరఖాస్తు చేసుకోవాలని పుల్లలచెరువు పశువైద్యాధికారి నాగుల్ మీరా తెలిపారు. ఈ పథకంలో మూడు రకాల షెడ్లకు నిర్మించుకోవచ్చని ఆయన తెలిపారు. గొర్రెలు, మేకల షెడ్లు, గొర్రెలు, ఆవుల షెడ్లు ,పెరటి కోళ్ల షెడ్ల ను నిర్మించుకోవచ్చని ఆయన అన్నా రు. గేదెలు, ఆవుల షెడ్లలో మరో మూడు రకాల షెడ్ల ను నిర్మించుకోవచ్చని,రెండు గేదెలు షెడ్లు, నాలుగు గేదెల షెడ్లు, ఆరు గేదెల షెడ్లను నిర్మించుకోవచ్చన్నారు.గొ ర్రెలు మేకల షెడ్లలో రెండు రకాలు ఇరవై గొర్రెలు, మేకల షెడ్లు, యాభై గొర్రెలు, మేకల షెడ్లు, కోళ్ల షెడ్లు వంద బ ర్డ్స్ షెడ్లు, రెండు వందల బర్డ్స్ షెడ్లు ఏర్పాటు చేసు కోవచ్చని ఆయన తెలిపారు. రెండు గేదెల షెడ్లు యూని ట్ కాస్ట్ 1,15,000 కాగా, లబ్ధిదారుని వాటా 11,500, ప్ర భుత్వం 1,03,500 చెల్లిస్తుందని, నాలుగు గేదెల షెడ్లు యూనిట్ కాస్ట్ 1,85,000 కాగా లబ్ధిదారుని వాటా 18, 500, ప్రభుత్వం 1,66,500 చెల్లిస్తుందన్నారు. ఆరు గేదె ల షెడ్లు యూనిట్ కాస్ట్ 2,30,000, లబ్ధిదారుని వాటా 23,000,1,07,000ల రూపాయలను ప్రభుత్వం చెల్లిస్తుందన్నారు. ఇరవైగొర్రెలు, మేకల షెడ్లకు యూనిట్ కాస్ట్ 1,30,000 కాగా లబ్ధిదారునువాటాఅ 39,000,ప్ర భుత్వం 91,000 చెల్లిస్తుందన్నారు. యాభై గొర్రెలు మేకల షెడ్లకు యూనిట్ కాస్ట్ 2,30,000 కాగా, లబ్ధిదా రుని వాటా 69,000,ప్రభుత్వం, 1,61,000 చెల్లిస్తుంద ని,వంద కోళ్ల షెడ్లకు యూనిట్ కాస్ట్ 87,000 కాగా లబ్ధిదారును వాటా 26,100, ప్రభుత్వం 60,900 చెల్లిసు ందని,రెండు వందలాలు కోళ్ల యూనిట్ కాస్ట్ 1,3 2,000 కాగా, లబ్ధిదారుని వాటా 39,600, ప్రభుత్వం 94,200 రూపాయలు చెల్లిస్తుందని ఆయన తెలిపా రు రైతు భరోసా కేంద్రంలోని పశు వైద్య సహాయకుల వద్ద అప్లికేషన్ తీసుకోవాలన్నారు. దరఖాస్తు చేసుకోవటానికి పాడి రైతులందరు అర్హులని, దరఖాస్తు చేసుకోవటా నికి ఆధార్ కార్డు, రేషన్ కార్డు,ఉపాధి హామీ జాబ్ కార్డు, స్థలానికి సంబంధించిన పట్టాతోపాటు దరఖాస్తు ఫా రంను పూర్తిచేసి పశువైద్య సహాయకులకు అందజేయా లన్నారు.పశు సంవర్ధక శాఖ, ఉపాధిహామీ సంయుక్తంగా ఈ పథకాన్ని అమలు చేస్తారన్నారు.

జల దిగ్బంధానికి చేరువలో లంక గ్రామాలు

- పర్యటించిన కలెక్టర్, ఎస్పీ, జేసీ, ఎమ్మెల్యే
- 20 వేల మంది సంరక్షణ చర్యలకు ఏర్పాట్లు
- బోట్లలో నిత్యావసర సరకులు పంపిణీకి సిద్ధం
- కొల్లురుకు చేరుకున్న ఎన్‌డీఆర్‌ఎఫ్, ఎస్‌డిఆర్‌ఎఫ్ బృందాలు

విశాలాంధ్ర - బాపట్ల : ప్రజలు, పశువుల ప్రాణ నష్టం జరగకుండా అధికారులు యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి ఆదేశించారు. కృష్ణా నది వరద ఉధృతి పెరగడం లంక గ్రామాలు జల దిగ్బంధం అయ్యే పరిస్థితి ఏర్పడడంతో జిల్లా కలెక్టర్ వెంకట మురళి కొల్లూరు మండలంలోనే ఉండి పర్యవేక్షిస్తున్నారు. ఆదివారం కొల్లూరు మండలంలోనే జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రాకార్ జైన్, బాపట్ల పార్లమెంట్ సభ్యులు తెన్నేటి కృష్ణ ప్రసాద్, జిల్లా ఎస్పీ తుషార్ డూడి, వేమూరు శాసనసభ్యులు నక్కా అనందబాబులతో జిల్లా కలెక్టర్ సమావేశం అయ్యారు. అనంతరం టెలి కాన్ఫరెన్స్ ద్వారా అన్ని శాఖల జిల్లా అధికారులు, తహసిల్దార్ లతో మాట్లాడారు. సహాయక చర్యలపై ఆయా శాఖల అధికారులకు ఆయన మార్గనిర్దేశం చేశారు. లంక గ్రామాలలోని ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని కలెక్టర్ మురళి చెప్పారు. 20 (హ్యాబిటేషన్స్) నివాస ప్రాంతాలలో సుమారు 20వేల మంది ప్రజల సంరక్షణ చర్యలు చేపట్టాలన్నారు. వరద ఉధృతి పెరగడంతో ఆయా గ్రామాలకు రహదారుల సంబంధాలు తెగిపోయాయన్నారు. ప్రజలను తరలించడానికి, ఆయా ప్రాంతాలకు నిత్యవసర సరుకులు సరఫరా చేయడానికి 40 బోట్లు సిద్ధంగా ఉంచామన్నారు. ఆయా ప్రాంతాలకు బోట్లు వెళ్లడానికి కొల్లూరు లాక్ నుంచి కొన్ని నివాస ప్రాంతాలకు, ధోనిపూడి లాక్ నుంచి మరికొన్ని, వెల్లటూరు లాక్ నుంచి మరికొన్ని, పెనుమూడు నుంచి మరి కొన్ని ప్రాంతాలకు బోట్లు వెళ్లేలా ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. బోట్ల నిర్వహణ, పర్యవేక్షణ బాధ్యత మత్స్యశాఖ అధికారులదేనన్నారు. ఎన్‌డిఆర్‌ఎఫ్, ఎస్‌డిఆర్‌ఎఫ్ బృందాలు కొల్లూరుకు చేరుకుని సిద్ధంగా ఉన్నాయని చెప్పారు. అరవింద వారిది వద్ద పోలీస్ పహారా పెంచాలని కలెక్టర్ తెలిపారు. నది పరివాహక ప్రాంతాలకు ఎవరని పోనివ్వకుండా పోలీసులు భద్రత చర్యలు తీసుకోవాలన్నారు. ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశించారన్నారు. వరద ఉధృతికి నష్టం వాటిల్లే 20 నివాస ప్రాంతాలలో 40 జనరేటర్లు సిద్ధంగా ఉంచుకోవాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. బోట్లు, జనరేటర్లకు అవసరమైన డిజిట్ సిద్ధం చేసుకోవాలని పౌర సరఫరాల శాఖ అధికారిని ఆదేశించారు. 24 ఫ్లెడ్ లైట్లు యుద్ధప్రాతిపదికన ఏర్పాటు చేయాలన్నారు. ప్రస్తుతం 8.4 లక్షల క్యూసెక్కుల వరద నీరు ప్రకాశం బ్యారేజ్ నుంచి దిగువకు వస్తున్నాయని చెప్పారు. సోమవారం నాటికి పది లక్షల క్యూసెక్కుల వరద నీరు పారుదల ఉంటుందని ప్రభుత్వం నుంచి సమాచారం వచ్చిందన్నారు. ఈ నేపథ్యంలో అధికారులు మరింత అప్రమత్తంగా ఉండి సహాయక చర్యలు తీసుకోవాలన్నారు. చిలుమూరు, ఈపూరు, పెద్దలంక, సుగుణలంక, ఆవులవారిపాలెం, గాజుర్లంక, ధోనిపూడి, పోతుర్లంక, రావిర్లంక, శివరాంపురం, తిప్పర్లంక, కిష్కిందపాలెం, వెల్లటూరు, తడికలపూడి, తిప్పలగడ్డ, తోకలపాలెం, చింతలమూడి, చాత్రగడ్డ, బొబ్బర్లంక, విరాట్ నగర్, గంజిపాలెం, లక్ష్మీపురం, లంకవానిదిబ్బ నివాస ప్రాంతాల ప్రజలకు సహాయక చర్యలు చేపట్టాలన్నారు. నిత్యవసర వస్తువులు, గ్యాస్ సిలిండర్లు, తాగునీటిని ఆ ప్రాంతాలకు బోట్ల ద్వారా అధికారులు తరలించాలని కలెక్టర్ ఆదేశించారు. శుద్ధ జలం 250 మిల్లీ లీటర్ వాటర్ ప్యాకెట్లు ప్రతిరోజు సగటున నాలుగు లక్షలు సరఫరా చేసేలా సిద్ధం చేసుకోవాలని ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఇ ని ఆదేశించారు. ఇప్పటికే 60వేల వాటర్ ప్యాకెట్లు కొల్లూరులో ఉంచినట్లు సంబంధిత ఎస్ఇ కలెక్టర్‌కు వివరించారు. ఇప్పటికే 9,600 కేజీల బంగాళాదుంపలు, 9,600 కేజీల ఉల్లిపాయలు ఆ ప్రాంతానికి చేర్చామనన్నారు. మిగిలినవి త్వరగా చేర్చాలని మార్కెటింగ్ శాఖ అధికారి కలెక్టర్ కు వివరించారు. సమీప ప్రాంతాలలో బోరు వినియోగించుకునే ప్రజలు నీటిని కాచి వడగట్టుకునేలా అవగాహన కల్పించాలన్నారు. డయేరియా రాకుండా జాగ్రత్తలు పాటించాలన్నారు. వైద్య శిబిరాల ఏర్పాటుతో ఆ ప్రాంతంలో ప్రజలకు సకాలంలో వైద్యం అందించాలని కలెక్టర్ చెప్పారు. గుర్తించిన 20 నివాస ప్రాంతాలలో ఐదుగురు చొప్పున వైద్య బృందాలు ఉండేలా చర్యలు తీసుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని ఆదేశించారు. డయేరియా వంటి అంటూ వ్యాధులు ప్రబలకుండా అవసరమైన ఔషధాలు సిద్ధంగా ఉంచుకోవాలని చెప్పారు. అలాగే పశువులు, పెంపుడు జంతువులకు ఎలాంటి ప్రాణ నష్టం జరగకుండా పశు వైద్యాధికారులు ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేయాలన్నారు. టీకాలు ముందుగా ఆ ప్రాంతంలో ఉంచాలన్నారు. సంబంధిత గ్రామాలలో నీరు నిల్వ లేకుండా దిగువ ప్రాంతాలకు వెళ్లడానికి అడ్డుపడే వాటిని తొలగించేరా ప్రోక్లైన్ లు, ఆయిల్ ఇంజన్ లను వినియోగించాలన్నారు. వ్యాధులు ప్రబలకుండా బ్లీచింగ్ వంటి పారిశుద్ధ్య కార్యక్రమాలను పంచాయతీ శాఖ అధికారులు చేపట్టాలన్నారు. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే అధికారులపై కఠిన చర్యలు ఉంటాయని, ఇప్పటికే ముగ్గురు అధికారులను సస్పెండ్ చేశామని తెలిపారు. విపత్తు సమయంలో అధికారులు నిబద్ధతతో పని చేయాలని జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రాకార్ జైన్ తెలిపారు. ఎవరికి కేటాయించిన విధులు వారు సక్రమంగా నిర్వహిస్తే ఎలాంటి సమస్యలు ఉత్పన్నం కావన్నారు. ప్రజలకు నష్టం జరగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని బాపట్ల పార్లమెంటు సభ్యులు తెన్నేటి కృష్ణ ప్రసాద్ చెప్పారు. ముందుగా అనారోగ్యంతో ఉన్న వారిని గుర్తించి వైద్యం అందించాలన్నారు. అవసరమైన ఔషధాలు సిద్ధం చేసుకోవాలన్నారు. జనరేటర్ల అవసరతపై ఆయన పలు సూచనలు చేశారు. ముఖ్యంగా కమ్యూనికేషన్ వ్యవస్థ, రవాణా వ్యవస్థలో సమస్యలు రాకుండా అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు. పునరావాస కేంద్రాలలో ప్రజలకు వ్యాధులు సాకకుండా చూడాలని, నాణ్యమైన భోజనం వండి పెట్టాలన్నారు. సురక్షిత నీరు అందించాలన్నారు. ప్రభుత్వం మార్గదర్శకాలను పక్కాగా అమలు చేయాలని వేమూరు శాసనసభ్యులు నక్కా ఆనందబాబు తెలిపారు. గంట... గంటకు.. వరద పెరుగుతున్న నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండి సంరక్షణ చర్యలు తీసుకోవాలన్నారు. వరద ఉధృతిపై రాష్ట్ర ముఖ్యమంత్రి నిరంతరం పర్యవేక్షిస్తున్నారని చెప్పారు. అధికారులు నిబద్ధతతో సీరియస్ గా పని చేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ తుషార్ డూడి, జిల్లా అధికారులు, ఆర్డీవోలు, తదితరులు పాల్గొన్నారు.

కిడ్నీ బాధిత కుటుంబ సభ్యులకు పెన్షన్ పంపిణీ

విశాలాంధ్ర - మార్టూరు : కిడ్నీ బాధిత కుటుంబ సభ్యులకు మంగళగిరి ఎన్‌ఆర్ఐ హాస్పిటల్ నందు సచివాలయ అధికారి పాలపర్తి నాగార్జున కిడ్నీ శాస్త్ర చికిత్స చేయించుకున్న హుస్సేన్‌కు నూతన పెన్షన్ రూ. 10 వేలు అందజేశారు. శాసనసభ్యులు ఏలూరి సాంబశివరావు ఆదేశాల మేరకు కిడ్నీ పాడై డయాలసిస్ చేయించు కుంటూ మంగళగిరి ఎన్‌ఆర్ఐ హాస్పిటల్లో హుస్సేన్ తల్లి తన కిడ్నీని కొడుకుకు ఇవ్వడంతో శాస్త్ర చికిత్స చేయించుకొని హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న వ్యక్తికి తెదేపా రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ షేక్ అబ్దుల్ రజాక్ మార్టూరు తెదేపా పట్టణ ఉపాధ్యక్షులు సెల్ సుభాని ద్వారా హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న హుస్సేన్ కు, తల్లి మహబు, హుస్సేన్ అమ్మమ్మ మహబూబ్బి ముగ్గురికి హాస్పటల్లో పెన్షన్ పంపిణీ చేశారు. ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న హుస్సేన్ కుటుంబానికి డయాలసిస్ చేయించుకుంటున్న హుస్సేన్ కు నూతన పెన్షన్ మంజూరు చేయించినందుకు ఎమ్మెల్యే ఏలూరు సాంబశివరావుకు హుస్సేన్ కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.

పాత పెన్షన్ విధానమే కొనసాగించాలి

విశాలాంధ్ర - రేపల్లె : కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈపీఎస్ విధానం వలన ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాలకు తీవ్ర ఆర్థిక నష్టం జరుగుతుందని అందువలన గతంలో ఉన్న పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని కోరుతూ రేపల్లె లో ఆదివారం ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాలు ఏపీటీఎఫ్ ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ నిర్వహించారు. స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద నుండి పురవీధులలలో ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాల నాయకులు మహిళా ప్రతినిధులు యుపిఎస్ వద్దు సిపిఎస్ ముద్దు అంటూ నినాదాలు అంటూ పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు. సెప్టెంబర్ 1 ఉద్యోగుల జీవితాల్లో చీకటి రోజులని బాపట్ల జిల్లా ఏపీటీఎఫ్ ప్రధాన కార్యదర్శి సోషలిజం అన్నారు. దశాబ్ద కాలంగా అమలు జరుగుతున్న పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని ఏపీటీఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు తేలప్రోలు శ్రీనివాసరావు అన్నారు. పట్నంలో ర్యాలీ నిర్వహించిన అనంతరం స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రేపల్లె, నగరం, చెరుకుపల్లి, నిజాంపట్నం, భట్టిప్రోలు, కొల్లూరు రేపల్లె మండల పట్టణ ఉపాధ్యాయులు, ఏపీటీఎఫ్ నాయకులు పాల్గొన్నారు.

లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తంగా ఉండాలి : ఎస్పీ

విశాలాంధ్ర - రేపల్లె : రేపల్లె - పెనుమూడి ఘాటు లోతట్టు ప్రాంతాలలో జిల్లా అడిషనల్ ఎస్పీ విఠలేశ్వర్, ఆదివారం ఉదయం పర్యటించారు. ప్రజలకు తగు సూచనలు, సలహాలు చేశారు. భారీ వర్షాలు కురిసే సమయంలో ఎవరూ కూడా నదులు, వాగులు దాటడం వంటి తప్పిదాలు చేయొద్దని తెలిపారు. గ్రామ ప్రజలతో మాట్లాడి వారికి అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రతినిత్యం పోలీస్ శాఖ అందుబాటులో ఉంటుందని వారికి ధైర్యాన్ని చెప్పారు. అడిషనల్ ఎస్పీ వెంట రేపల్లె సీఐ మల్లికార్జున్ రావు అడవుల దీవి ఎస్సై, చందోలు ఎస్సై, వారి సిబ్బంది ఉన్నారు.

కనుల పండువగా శివయ్య కళ్యాణం

విశాలాంధ్ర - చీరాలరూరల్ : మాస శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని చీరాల నల్ల గాంధీ బొమ్మ కూడలి వద్ద ఉన్న శ్రీ గంగా భ్రమరాంబ సమేత శ్రీ మల్లేశ్వర స్వామి వారి కల్యాణాన్ని కన్నుల పండువగా నిర్వహించారు. స్వామి వారిని వివిధ రకాల ఆభరణాలతో, పుష్పమాలికలతో సుందరంగా అలంకరించారు. స్వామి వారిని, దేవేరులను ప్రత్యేక మంటపం లోకి వేంచేపు చేసి సుమంగళ వాయిద్యాల మధ్య, వేదోక్త మంత్రాలతో ఆలయ పూజారులు రమణ, భాస్కర శర్మ, దివాకర శర్మలు స్వామి వారి కల్యాణాన్ని నిర్వహించారు.

కృష్ణమ్మ ఉగ్రరూపం

అరవింద వారధి వద్ద కృష్ణా నదికి గండి

విశాలాంధ్ర - కొల్లూరు: కృష్ణమ్మ ఉగ్రరూపానికి తీర ప్రాంత గ్రామాలు వరద ముంపు భారిన పడ్డాయి. కొల్లూరు మండలపరిధిలోని పెసర్లంక-పెదలంక అరవిండ వారధి వద్ద ఉన్న గండి ప్రాంతం నుంచి వరద నీరు రాకుండా ఏర్పాటు చేసిన అడ్డుకట్ట కోతకు గురవ్వడంతో వరద నీరు కొల్లూరు కరకట్ట వైపుకు చొచ్చుకొని రావడంతోపాటు, రహదారులపైకి చేరి లంక గ్రామాలు జలదిగ్భందలో చిక్కుకున్నాయి. మండలపరిధిలోని పెసర్లంక, పెదలంక, ఆవులవారిపాలెం, గాజుల్లంక, సుగ్గునలంక, చింతర్లంక, ఈపూరులంక, చిలుమూరులంక, పోతార్లంక, కిష్కిందపాలెం, జువ్వలపాలెం, తిప్పలకట్ట, తోకలవారి పాలెం, తడికలపూడి గ్రామాలను వరద నీరు చుట్టుముట్టడంతో అన్ని గ్రామాలు జలదిగ్భందలోకి వెళ్లాయి. వరద నీరు పంట పొలాలలోకి చేరడంతో వాణిజ్య పంటలైన అరటి, పసుపు, కంద, తమలపాకు, జామ పంటలు ముంపు భారిన పడి రైతులకు తీవ్ర నష్టం వాటిల్లనుంది. లంక గ్రామాలకు వరదలు సంభవించిన నేపథ్యంలో జిల్లా కలెక్టర్ జె. వెంకటమురళి, జిల్లా ఎస్పీ తుషార్ డూడి, జిల్లా ప్రత్యేకాధికారి శేషగిరిబాబులు కొల్లూరులోని గ్రామాలలో పర్యటించి ప్రజలను అప్రమత్తం చేశారు. వరద ప్రభావిత గ్రామాల ప్రజల కోసం 6 పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేసినప్పటికీ ప్రజలు తరలిరాకపోవడంతో పునరావాస కేంద్రాలు బోసిపోయాయి. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ వెంకట మురళీ ప్రభుత్వ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి వరద ప్రభావిత ప్రాంతాలలో ప్రజల ప్రాణాలకు ఎటువంటి నష్టం వాటిల్లకుండా తగిన చర్యలు చేపట్టాలని ఆదేశాలు జారీ చేశారు. ముంపు గ్రామాలలో ప్రజలకు అవసరమైన సౌకర్యాలను తక్షణం కల్పించడానికి ఏర్పాటు చేయాలని, పడవల సాయంతో ముంపు వాసులను పునరావాస కేంద్రాలకు తరలించాలని సూచించారు. వేమూరు ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు, బాపట్ల ఎంపీ తేనేటి కృష్ణప్రసాద్‌లు వరద ప్రభావిత గ్రామాలలో పర్యటించిన అనంతరం కలెక్టర్‌తో సమావేశమై సహాయక చర్యల విషయంపై చర్చించారు.

అరవింద వారధి వద్ద కృష్ణా నదికి గండి

కృష్ణ నది ఉగ్రరూపానికి తీర ప్రాంత గ్రామాలు వరద ముంపు భారిన పడ్డాయి. కొల్లూరు మండల పరిధిలోని పెసర్లంక-పెదలంక అరవింద వారధి వద్ద ఉన్న గండి ప్రాంతం నుంచి వరద నీరు రాకుండా ఏర్పాటు చేసిన అడ్డుకట్ట కోతకు గురవ్వడంతో వరద నీరు కొల్లూరు కరకట్ట వైపుకు చొచ్చుకొని రావడంతోపాటు, రహదారులపైకి చేరి లంక గ్రామాలు జలదిగ్భందలో చిక్కుకున్నాయి. మండలపరిధిలోని పెసర్లంక, పెదలంక, ఆవులవారిపాలెం, గాజుల్లంక, సుగ్గునలంక, చింతర్లంక, ఈపూరులంక, చిలుమూరులంక, పోతార్లంక, కిష్కింద పాలెం, జువ్వలపాలెం, తిప్పలకట్ట, తోకలవారిపాలెం, తడికలపూడి గ్రామాలను వరద నీరు చుట్టుముట్టడంతో అన్ని గ్రామాలు జలదిగ్భందలోకి వెళ్లాయి. వరద నీరు పంట పొలాలలోకి చేరడంతో వాణిజ్య పంటలైన అరటి, పసుపు, కంద, తమలపాకు, జామ పంటలు ముంపు భారిన పడి రైతులకు తీవ్ర నష్టం వాటిల్లనుంది. లంక గ్రామాలకు వరదలు సంభవించిన నేపథ్యంలో జిల్లా కలెక్టర్ జె. వెంకటమురళి, జిల్లా ఎస్పీ తుషార్ డూడి, జిల్లా ప్రత్యేకాధికారి శేషగిరిబాబులు కొల్లూరులోని గ్రామాలలో పర్యటించి ప్రజలను అప్రమత్తం చేశారు.

కొల్లూరు మండలం పెసర్లంక అరవింద వారధి వద్ద నదికి వేసిన అడ్డుకట్టకు ఏర్పడిన గండి నుంచి ప్రవహిస్తున్న వరద నీరు

కొల్లూరు మండలం పెదలంక అరవింద వారధి వద్ద వరద ఉధృతి

విపత్తును ఎదుర్కోనేందుకు అప్రమత్తం

- చిలుమురు లంక గ్రామ ప్రజలు పునరావాస కేంద్రానికి తరలింపు
- కృష్ణ నది పరివాహక ప్రాంతంలో 250 మందితో బందోబస్తు
- లోతట్టు ప్రాంతాల్లో రెస్క్యూ బృందాలు మోహరింపు
- అధైర్య పడొద్దు..పోలీస్ శాఖ అండ
- ఎస్పీ తుషార్ డూడీ

విశాలాంధ్ర - బాపట్ల : లోతట్టు ప్రాంతాలలోని ప్రజలు ప్రభుత్వం ఏర్పాటు చేసిన సురక్షితమైన పునరావాస కేంద్రాలకు వెళ్లాలని జిల్లా ఎస్పీ తుషార్ డూడి సూచించారు. ఎగువ నుండి వస్తున్న వరద కారణంగా ప్రకాశం బ్యారేజ్ గేటులు తెరవడం వల్ల కృష్ణా నదిలో వరద ఉధృతి పెరగడంతో కొల్లూరు మండలంలోని చిలుమూరు లంక గ్రామ ప్రజలను అప్రమత్తం చేసి ఆదివారం ప్రభుత్వం ఏర్పాటు చేసిన పునరావాసాలకు తరలించారు. అనంతరం ఎస్పీ లంక గ్రామాలను, అరవిందా వారిది వద్ద కృష్ణానది ప్రవాహాన్ని పరిశీలించారు. వారధి వద్ద కృష్ణానది కరకట్ట బలహీనంగా ఉండడంతో ప్రమాదం జరిగే అవకాశం ఉందన్నారు. కరకట్ట తెగితే కొల్లూరు, లంక గ్రామాలు ముంపుకు గురైయ్యే ప్రమాదం ఉందని రాకపోకలు నిలిచిపోయే అవకాశం ఉటుందని వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. పోలీస్ అదికారులు, సిబ్బందితో, ఎన్‌డిఆర్ఎఫ్, రెస్క్యూ బృందాలతో ప్రత్యేకంగా సమావేశమై విధులు గురించి దిశా నిర్దేశం చేశారు. తీవ్ర వాయుగుండం ప్రభావంతో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా ప్రకాశం బ్యారేజ్ గేట్లను తెలుస్తుండడంతో దిగువన బాపట్ల జిల్లాలోని కృష్ణానది పరివాహక ప్రాంతాలైన కొల్లూరు, రేపల్లె మండలాల్లోని లంక గ్రామాలు వరద ముంపునకు గురయ్యే అవకాశం ఉండడంతో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా ముందస్తు జాగ్రత్త చర్యలలో భాగంగా ఎస్పీ కల్వర్టుల వద్ద, వంతెనల వద్ద, లోతట్టు ప్రాంతాల వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ కృష్ణా నది పరివాహక ప్రాంతంలోని లోతట్టు లంక గ్రామాల చుట్టుపక్కల వరద ఉధృతి పెరిగిందన్నారు. ప్రజలు వరద ఉధృతి తగ్గేవరకు ప్రయాణాలు చేయవద్దని, పొంగిపొర్లుతున్న వాగులు, వంకలను దాటి వెళ్లే ప్రయత్నం ఎవరు చేయవద్దన్నారు. గత పరిణామాలను దృష్టిలో ఉంచుకొని అడిషనల్ ఎస్పి టి.పీ విఠలేశ్వర్ ఆధ్వర్యంలో ఇద్దరు డిఎస్పీలు, ముగ్గురు సిఐలు, 15 మంది ఎస్ఐలతో కలిపి సుమారు 250 మంది పోలీస్ అధికారులు సిబ్బందితో కృష్ణానది పరివాహక లోతట్టు ప్రాంతాలలో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ముంపు తీవ్రత ఎక్కువగా ఉండే అవకాశం ఉన్న ప్రాంతాలలో ఎన్డీఆర్ఎఫ్, రెస్క్యూ బృందాలను సిద్ధంగా ఉంచామన్నారు. ఎటువంటి విపత్కర పరిస్థితులు ఎదురైన దీటుగా ఎదుర్కొనేందుకు జిల్లా పోలీస్ యంత్రాంగం 24 గంటలు అప్రమత్తంగా ఉంటుందన్నారు. ప్రజలు ధైర్యంగా ఉండాలి పోలీస్ వ్యవస్థ నిత్యం అందుబాటులో ఉంటుందన్నారు. ప్రజలందరూ సంయమనంతో పోలీసు, రెవిన్యూ వారు ఇచ్చే సూచనలు పాటిస్తూ సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని అక్కడ వారికి కావాల్సిన అన్ని ఏర్పాట్లను చేశారని తెలిపారు. అడిషనల్ ఎస్పి టి.పీ విఠలేశ్వర్, రేపల్లె డిఎస్పి టి. మురళీకృష్ణ, ఇతర పోలీసు అధికారులు, రెవెన్యూ అధికారులు ఉన్నారు.

వరద ముంపు ప్రాంతాలలో ఎంపీ తెన్నేటి పరిశీలన

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు వరద ముంపునకు గురైన భట్టిప్రోలు మండలం, వెల్లటూరు గ్రామంలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రంను, మెడికల్ క్యాంప్‌ను ఎంపీ తన్నెటి కృష్ణప్రసాద్ పరిశీలించారు. బాధితులకు ఏర్పాటు చేసిన సౌకర్యాలను ఆర్.డి.ఓ రవీందర్‌తో కలిసి ఎంపీ పరిశీలించారు.వరద ముంపు బాధితులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా పూర్తి స్థాయిలో సౌకర్యాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు.

విద్యార్థుల మృతి బాధాకరం : ఎరిక్షన్ బాబు

విశాలాంధ్ర-పెద్దారవీడు : మండలంలోని కొత్తపల్లి గ్రామంలో ప్రమాదవశాత్తు నీటికుంటలో పడి మృతి చెందిన కొత్తపల్లి శివ, ఆరవీటి ఏడుకొండలు, కొత్తపల్లి మనుల మృతదేహాలకు యర్రగొండపాలెం నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి గూడూరి ఎరిక్షన్ బాబు నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులకు ఎరిక్షన్ బాబు ప్రగాఢ సానుభూతి తెలిపారు. నీటి కుంట వద్దకు వెళ్లి ప్రమాద ఘటనను అడిగి తెలుసుకున్నారు. అల్లారు ముద్దుగా పెంచుకున్న కుమారులు ఇలా మృతి చెందడం దురదృష్టకరమని ఎరిక్షన్ బాబు అన్నారు. ప్రమాద ఘటనను సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకువెళ్లి కుటుంబాలను ఆదుకుంటామని తెలిపారు. వారి కుటుంబాలకు తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందని ధైర్యం చెప్పారు. ఎరిక్షన్ బాబుతో పాటు సబ్ కలెక్టర్, డీఎస్పీఓ, సిఐ, తహశీల్దారు, ఎంపీడీఓ, అధికారులు, టీడీపీ కూటమి నాయకులు పాల్గొన్నారు.

అక్షయ హెల్పింగ్ హాండ్స్ ..రక్తదాన శిబిరం

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధినేత కొణిదెల పవన్ కళ్యాణ్ జన్మదినం సందర్భంగా బాపట్ల పురపాలక సంఘం ఉన్నత పాఠశాల అక్షయ హెల్పింగ్ హాండ్స్ ఆధ్వర్యంలో జనసేన నాయకులు కామిశెట్టి సాయిబాబు రక్తదాన శిబిరానికి ఏర్పాటు చేశారు. ఈ రక్తదాన శిబిరాన్ని ఎంపీ తెన్నేటి కృష్ణ ప్రసాద్, బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ చేతుల మీదుగా రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ రక్తదాన శిబిరానికి 57 మంది వచ్చి రక్తదానం చేశారన్నారు. సామాజిక బాధ్యతగా ముందుకు వచ్చి రక్తదానం చేసిన యువకులను, ఇంత మంచి కార్యక్రమం ఏర్పాటు చేసిన జనసేన నాయకుడు సాయిబాబాను కృష్ణప్రసాద్ అభినందించి రక్తదానం చేసిన వారికి ప్రశంసా పత్రాలు అందజేశారు. బ్లడ్ డొనేట్ చేసిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు గోలపల శ్రీనివాసరావు, జనసేన పార్టీ నాయకులు లేళ్ల తులసి కుమారి,కరుమూరి అంజినేష్, టిడిపి, బిజెపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

'ప్రజా సమస్యల పరిష్కార వేదిక' రద్దు

విశాలాంధ్ర - బాపట్ల : ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం సోమవారం తాత్కాలికంగా రద్దు చేశామని జిల్లా రెవిన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కృష్ణా నది వరద ఉధృతి పెరిగి విపత్తు నిర్వహణ చర్యలలో జిల్లా కలెక్టర్, జిల్లా అధికారులంతా నిమగ్నమై ఉన్నందున సోమవారం పిజిఆర్ఎస్ రద్దు చేశామన్నారు. ఈ నేపథ్యంలో బాపట్ల జిల్లాలోని ప్రజలు గమనించి కలెక్టరేట్ కి సోమవారం ఎవరూ రావద్దని ఆయన కోరారు.

ముంపు ప్రాంతాల్లో ఎమ్మెల్యే వేగేశన పర్యటన

విశాలాంధ్ర - బాపట్ల : వరద ముంపుకు గురైన గ్రామాల్లోని పంట పోలాలను ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ ఆదివారం విస్తృతంగా పర్యటించి రైతులతో మాట్లాడారు. ఆకాల వర్షం దాటికి రైతులు సాగు చేసిన పోలాలు మునిగిపోవటం బాధకరం అన్నారు. బాపట్ల మండలం, కర్లపాలెం మండలంలోని వరద నీటిలో ఉన్న వరి మొక్కలు చూపిస్తూ రైతులు తీవ్ర దు:ఖించారని తెలిపారు. ఎమ్మెల్యే స్వయంగా తన ఫోన్‌లో విడియోలు తీశారు. ప్రభుత్వం దృష్టికి జరిగిన నష్టాన్ని వివరిస్తానని ప్రభుత్వంపరంగా సాయం అందేలా చర్యలు తీసుకుంటానన్నారు. ఆయన వెంట వ్యవసాయాధికారులు, పార్టీ నాయకులు, రైతులు ఉన్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడు దుర్మరణం

విశాలాంధ్ర - కర్లపాలెం : కర్లపాలెం హెచ్‌జేబీ డిగ్రీ కళాశాల వద్ద జరిగిన ఆదివారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు మృతి చెందగా మరో ఇరువురికి తీవ్ర గాయాలైన సంఘటన చోటుచేసుకుంది. సేకరించిన వివరాల మేరకు కర్లపాలెం ఐలాండ్ సెంటర్‌కు చెందిన గాజుల బాల వెంకటఅమర్‌నాధ్, షేక్ జిలాని, ఉదయ్‌లు బాపట్ల నుంచి కర్లపాలెం వైపు వస్తుండగా ఎదురుగా వస్తున్న లారీ ఢీకొంది ఈ దుర్ఘటనలో బాల వెంకటఅమర్‌నాథ్ అక్కడికక్కడే మృతి చెందారు. గాయపడిన జిలాని ఉదయ్‌లను ఎస్సై రవీంద్ర పోలీస్ వాహనంలో బాపట్ల ఏరియా వైద్యశాలకు తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

పొలాల్లో వర్షపు నీరు బయటకు మళ్లింపు

విశాలాంధ్ర - పిట్టలవానిపాలెం :

బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో కురిసిన వర్షం ధాటికి రైతుల పంట పొలాలు ముంపునకు గురయ్యాయి.వర్షపు నీటితో వాగులు, కాలువలు పొంగిపొర్లుతున్నాయి. మండలంలో రైతులు సాగు చేసిన వరి పంట పొలాల్లో వర్షపు నీరు తీవ్రస్థాయిలో చేరడంతో పంట పొలాలు ముంపునకు గురయ్యాయి.దీంతో పంట పొలాల్లో చేరిన వర్షపు నీరు బయటకు పారకపోవడంతో రైతులు ఏం చేయాలో తెలియక దిక్కుతోచని స్థితిలో ఉండిపోయారు.చందోలు గ్రామంలోని నవాబు మన్యంలో గల సుమారు 150 ఎకరాల వరి పంట పొలాలు పూర్తిగా నీట మునిగి చెరువులను తలపిస్తున్నాయి.విషయం తెలుసుకున్న బాపట్ల ఎంఎల్ఏ వేగేశన నరేంద్ర వర్మ ఆదేశాల మేరకు మండల టీడీపీ కన్వీనర్ అఫ్జల్ దగ్గరుండి క్రేన్ సహాయంతో గండి కొట్టిచ్చి పొలాల్లో నిలిచిన వర్షపు నీటిని బయటకు మళ్ళింప చేశారు. టీడీపీ నాయకులు, కార్యకర్తలు, రైతులు ఉన్నారు.

నీట మునిగిన పంట పొలాలు

విశాలాంధ్ర - నిజాంపట్నం : బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో కురిసిన వర్షాల ధాటికి రైతుల పంట పొలాలు ముంపునకు గురయ్యాయి.వర్షపు నీటితో వాగులు, కాలువలు పొంగిపొర్లుతున్నాయి. మొన్నటివరకు చినుకు రాక కోసం ఎదురుచూసిన రైతులకు ఈ కుండపోత వర్షం రైతుల కంటిమీద కునుకులేకుండా చేస్తుంది.ఒకటే ఏకధాటి వర్షంతో రైతులు అతలాకుతలమవుతున్నారు. మండలంలో రైతులు సాగు చేసిన వరి పంట పొలాలు ముంపునకు గురై చెరువులను తలపిస్తున్నాయి.పంట పొలాల్లో వర్షపు నీరు తీవ్రస్థాయిలో చేరడంతో పంట పొలాలు ముంపునకు గురయ్యాయి.దీంతో పంట పొలాల్లో చేరిన వర్షపు నీరు బయటకు పారకపోవడంతో రైతులు ఏం చేయాలో తెలియక దిక్కుతోచని స్థితిలో ఉండిపోయారు.దాదాపు నూరు శాతం వరకు పూర్తి చేసుకున్న వరి నాట్లుతో వర్షాలకు పంట పొలాలు దెబ్బతింటే మరో మారు సాగు చేయటానికి కూడా నారు దొరికే పరిస్థితి లేదని రైతులు మరింత ఆవేదనకు గురవుతున్నారు. ఇప్పటికే ఎకరాకు పదివేల రూపాయలకు పైగా ఖర్చు చేయగా కొందరు ఈ ఖర్చుతో పాటు తొలి విడతగా ఎరువులను కూడా వినియోగించారు.వర్షాలు తగ్గుముఖం పట్టకపోవడం, వర్షపు నీరు పొలాల్లోనే ఉండిపోవడంతో ఈ పరిస్థితుల్లో రైతులు తమ పంటను నష్టపోవడం ఖాయం అని రైతులు కలత చెందుతున్నారు. ఇక తమను ప్రభుత్వమే ఆదుకోవాలని రైతులు వేడుకుంటున్నారు.

పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలి

విశాలాంధ్ర - చీరాలరూరల్ : సిపిఎస్ పెన్షన్ ప్రారంభ దుర్దినాన్ని గుర్తు చేసుకుంటూ ఏపీటీఎఫ్ చీరాల జోన్ చీరాల ఎమ్మార్వో కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా బాపట్ల జిల్లా ఉపాధ్యక్షుడు బుర్ర సాంబశివరావు మాట్లాడుతూ సిపిఎస్ విధానాన్ని వెంటనే రద్దు చేయాలని ఉద్యోగులకు జరుగుతున్న నష్టాన్ని గమనించి ప్రభుత్వాలు పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని కోరారు. సిపిఎస్ విధానంలో ఉపాధ్యాయుల నుండి స్వీకరించిన కాంట్రిబ్యూషన్ లెక్కలు సరిగ్గా లేవని వాటి వివరాలను వెంటనే తెలపాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన యుపిఎస్ విధానం కూడా లోపభూయిష్టంగా ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆదినారాయణ, సరళ కుమారి, జి నాగమల్లేశ్వరరావు, చేజర్ల శ్రీనివాసరావు, ప్రతాప్, జిఏవి ప్రసాద్, ఆలూరి శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

పంటలు సంరక్షణకు రైతులు జాగ్రత్తలు చేపట్టాలి

విశాలాంధ్ర - మార్టూరు : మార్టూరు మండలంలో గత మూడు రోజులుగా 148 మిల్లీలీటర్ల వర్ష కురిసిందని మండల వ్యవసాయాధికారి కిరణ్ కుమార్ తెలిపారు. ప్రస్తుతం వర్షం ఆగినందున వివిధ పైర్లలో రైతులు చేపట్టవలసిన వివిధ పనులను తెలిపేరు. మొక్కజొన్న పత్తి,మినుము పంటలో ఉన్న నీటిని వీలైనంత త్వరగా బయటకు పంపాలన్నారు. తరువాత ఎకరానికి 25 కిలోలయూరియా, 10 కిలోల పోటాష్ పై పాటిగా చల్లుకోవాలి. ఖాండము తొలిచే పురుగు మరియు ఎండు తెగులు వచ్చే అవకాసం ఉన్నందున ఎకరానికి 400 మిల్లీలీటర్ల ప్రోఫినోఫోస్ మరియు ప్రొపికోనజోల్ 200 మిల్లీలీటర్ పిచికారీ చేసుకోవాలన్నారు. వర్షాలకు ఆకు మచ్చ తెగులు వచ్చే అవకాశం ఉన్నందున హెక్సకోనజోల్ 2 ఎంఎల్ లేదా కార్బండజిమ్ 1 గ్రామ్ లీటర్ నీటికి కలిపి 15 రోజుల వ్యవధిలో రెండు సార్లు పిచికారీ చేసుకోవాలన్నారు.ప్రత్తిలో పూత మరియు గూడ రాలె అవకాశం ఉన్నందున బొరాక్స్ 1.5 గ్రామ్ లీటర్ నీటికి కలిపి వరం రోజుల వ్యవధిలో రెండు సార్లు పిచికారీ చేసుకోవాలని చెప్పారు. . అధిక తేమను తట్టుకోవడానికి 1 శాతం నీటిలో కరిగే ఎరువులైన 19-19-19 లేదా 17-17-17 లేదా పొటాషియం న్యైట్రటరరట్ పిచికారీ చేయయలని వ్యవసాయాధికారి రైతులకు తెలిపారు.

లోతట్టు ప్రాంత ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలింపు

విశాలాంధ్ర - రేపల్లె : రాష్ట్ర రెవెన్యూ, రిజిస్ట్రేషన్ స్టాంప్స్ శాఖా మంత్రి అనగాని సత్యప్రసాద్ ఆదేశాలు మేరకు గత రెండు రోజులుగా పడుతున్న వర్షాల ప్రభావంతతో రేపల్లె రూరల్ మండలం పెనుమూడి గ్రామంలో కృష్ణనది వరద ఉధృతిని ప్రభుత్వ అధికారులతో కలిసి అనగాని శివప్రసాద్ సందర్శించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు పంతాన్ని మురళీధర్ రావు, రేపల్లె రూరల్ సీఐ సాంబశివరావు, గుర్రం మురహరరావు, తదితర నాయకులు పాల్గొన్నారు.

రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : భారీ వర్షాలకు నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని భీమ్ రావ్ భారత పార్టీ జిల్లా అధ్యక్షులు పర్రె కోటయ్య అన్నారు. నగరం మండలం పెద్దపల్లి పంచాయతీ పరిధిలో, రెండు రోజుల నుంచి కురుస్తున్న భారీ వర్షాలు వలన పూర్తిగా నీటి మునిగిన పొలాలను కొచ్చర్ల వినయ్ రాజు పంట పొలాలు పరిశీలించారు.

రైతులు వరదనీటిపై అప్రమత్తంగా ఉండాలి

విశాలాంధ్ర - పర్చూరు : ప్రతి, వరి సాగు చేసిన రైతులు అధిక వర్షాలకు సూచనలు పాటించాలని సహాయ వ్యవసాయ సంచాలకులు నాగభైరు మోహన్‌రావు తెలిపారు. పర్చూరు మండలంలోని చేరుకూరు, కొత్తపాలెం లోని వరి మరియు ప్రత్తి పొలాలను పర్చూరు సహాయ వ్యవసాయ సంచాలకులు మోహనరావు సందర్శించి,రైతులకు తగు సూచలను,సలహాలను తెలిపారు. వరి పంట పొలంలో నీటిని తీసివేసి, ఎకరానికి 30 కేజీ ల యూరియా, 15 కేజీ ఎం ఓ పి ఎరువును బూస్టర్ డోస్ గా వేసుకోవాలన్నారు.వరి విత్తినం 15 నుండి 20 రోజుల పైరులో కలుపు నివారణకు ఎకరానికి 100 ఎంఎల్ బిస్ పైరిబాక్ సోడియంను పిచికారి చేయాలని తెలిపారు. వరి నారు మడిలో నీరు నిల్వ లేకుండా, పూర్తిగా బయటకు నీరు వెళ్ళ బెట్టిన తర్వాత, 5 సెంటుల నారు మడి కి 1 కిలో యూరియా ,1 కిలో పొటాష్ వేసుకోవాలని తెలిపారు, నారు మడికి ఒక లీటర్ నీటికి 2 గ్రాముల కార్బండ్ జిమ్, మాన్ కో జెబ్ పిచికారి చేయాలని తెలిపారు.ప్రత్తి లో నీటిని తీసిన తర్వాత యెకరానికి యూరియా 25 కేజీ లు,15 కేజీల ఎరువును బూస్టర్ డోస్‌గా వేయాలని తెలిపారు, చెరుకూరు, కొత్త పాలెం వీఏఏలు నాగబాబు, రాజీవి పాల్గొన్నారు.

బాధితులకు అన్నదానం

విశాలాంధ్ర - చీరాల రూరల్ : అల్ప పీడన ప్రభావంతో మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు ప్రజలు ఇండ్లను వదిలి బయటకు రావడం లేదు. చిరు వ్యాపారులు, తోపుడు బండ్ల వర్తకులు, కూలి పనులు చేసుకుని జీవనం సాగించే వారు దుర్భర పరిస్థితుల్లో ఇళ్ళలోనే ఉంటున్నారు. చీరాల నుండి స్వర్ణ గ్రామానికి వెళ్ళే దారిలో పెద్ద కాలువ వద్ద యానాది సామాజిక వర్గం వారు గుడిసెలు వేసుకుని నివాసం ఉంటున్నారు. వర్షం వలన పనులు లేక ఆకలితో అలమటిస్తున్నారు. విషయం తెలుసుకున్న చీరాల నియోజక వర్గ తెదేపా అధికార ప్రతినిధి ఎం మహేంద్ర నాథ్ జోరున కురుస్తున్న వర్షంలోనూ ఆ ప్రదేశానికి వెళ్లి వారికి ఆహార పొట్లాలు, మంచినీరు అందించారు. ఏ ఇబ్బంది ఎదురైనా ఫోన్ చేయమని అవసరమైన సాయం అందిస్తామని భరోసా ఇచ్చారు. వర్షం పెరిగితే బస్సును పంపి సురక్షిత ప్రాంతాలకు తరలిస్తామని వారికి తెలిపారు. ఈ కార్యక్రమంలో లావేటి శ్రీనివాస తేజ, శరత్, కుమార్, అమర్ నాథ్, రవితేజ, రబ్బాని, హరికృష్ణ, తెదేపా కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

మాజీ సైనికుడికి పరామర్శ

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : శనివారం రాత్రి బాపట్ల పట్టణం గడియార స్తంభం సెంటర్ వద్ద యాక్సిడెంట్ కారణంగా గాయపడి హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న మాజీ సైనికుడు అద్దంకి రామారావుని మాజీ సైనిక సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు సభ్యులతో కలసి పరామర్శించి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ఉపాధ్యక్షులు పుట్టా ఆదిశేష రెడ్డి, ఉమ్మడి గుంటూరు జిల్లా కో ఆర్డినేషన్ కమిటీ అధ్యక్షులు సుంకర శేషగిరి రావు, సీనియర్ మాజీ సైనికులు తోట దుర్గా రావు, మేకా ఏడుకొండల రావు, తాడివాక రుక్మానందరావు, పసుపులేటి ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

ఉపాధిలో అవినీతి మేత

- ఎఫ్ఏల నుంచి ఏపీఎం డబ్బు వసూలు
- పర్యటనకు రూ.2వేలు, ఫిర్యాదుకు రూ.10వేలు
- ప్రజాప్రతినిధులూ బాధితులే

విశాలాంధ్ర-నాగులుప్పలపాడు : పేదలకు ఉపాధి కల్పించాల్సిన ఎన్ఆర్ఈజీఎస్ పథకం ఆ శాఖ అధికారులకు కల్పతరువుగా మారుతోంది. కంచే చేను మేసిన చందంగా ఏకంగా ఆ విభాగం ఏపీవో రవికుమార్ ఎస్ఏల నుంచి వసూళ్లకు పాల్పడుతున్నారు. దీంతో ఎవరికి చెప్పుకోవాలో తెలియక వారు మిన్నకున్నారు. ఇటీవల ఓ ప్రజాప్రతినిధి, ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిసింది.

పర్యటిస్తే ఫలహారం, ఫిర్యాదుపస్తే ముడుపులు

సాధారణంగా గ్రామాల్లో ఉపాధి పనులు జరిగే సమయంలో ఏపీవో పర్యటిస్తుంటారు. హాజరు నమోదు, పనుల పరిశీలన చేయడం వారి విధుల్లో భాగంగా ఉంటుంది. అయితే నాగులుప్పలపాడు మండలంలో మాత్రం అధికారుల పర్యటన ఉందంటే అక్కడి ఎఫ్ ఏ (ఫీల్డ్ అసిస్టెంట్)కు చేతి చమురు వదలాల్సిందే పైఅధికారులకు భోజనం పెట్టాలంటూ, నేరుగా ఎఫ్ఏల నుంచి ఏపీవో రవికుమార్ నగదు వసూలు చేస్తున్నారు. నిత్యం ఏపీవో దోపిడి తట్టుకోలేక ఎఫ్ ఏలు లబోదిబోమంటున్నారు. ఇక ఆవు చేలో మేస్తే దూడ గట్టున మేస్తుందా..? అన్న తీరుగా ఏపీవో తీరే వివాదస్పదంగా ఉండగా, కంప్యూటర్ ఆపరేటర్లుకూడా చిల్లర వసూళ్లకు తెగబడుతున్నారు. కొలతల పేరుతో టీఏలు, ఈసీ, డేటాఎంట్రీ టెక్నీషియన్లు కూడా వసూళ్ల పర్వానికి తెరతీస్తున్నారు.



కొత్తగా ఎవరైన జాబ్ కార్డు కోసం దరఖాస్తు చేసుకుంటే రూ.200 నుంచి రూ.500 వరకు ఎఫ్ఏ వసూలు చేసి కంప్యూటర్ ఆపరేటర్కు ఇవ్వాల్సిన పరిస్థితి నెలకొంది.

ఫిర్యాదు వస్తే రూ.10వేలు :

ఇటీవల ఓ పంచాయతీలో కొత్తగా చేరిన ఎఫ్ఏపై గ్రామస్థులు ఫిర్యాదు చేశారని ఏపీవో హడావుడి చేశారు. తానేమి అవినీతి చేయలేదని, మస్టర్లు వేసుకోలేదని ఎఫ్ ఏ తెలిపినా, జరగరానిదేదో జరిగిపోయిందన్న హడావుడి ఏపీవో చేశారు. దీంతో ఏం చేయాలో పాలుపోక రూ.పదివేలు సమర్పించుకున్నట్లు సమాచారం.

మరో గ్రామంలో ఓ ప్రజాప్రతినిధి ఉపాధి పథకం కింద జామతోట సాగు చేశాడు. ఇందుకు సంబంధించి మొక్కలు కొనుగోలు చేశాడు. మొక్కలు నాటించాడు, ఫోటోలు ఎన్ఆర్ఎస్ సైట్లో అప్లోడ్ చేయించారు. ఇందుకు గాను తొలివిడతగా రూ.20వేలు ప్రభుత్వం మంజూరు చేసింది. అయితే ఇక్కడి వాతావరణం సెట్కాకపోవడం మొక్కలు బతకలేదు. మొక్కలు చనిపోయాయి. దీంతో ఆయన మొక్కలు లేకుండా నగదు డ్రా చేశారని అధికారులే ఓ ప్రతికలో కథనం రాయించారు. సదరు ప్రజాప్రతినిధిపై ఒత్తిడి తేవడంతో ఆయన వచ్చిన రూ.20వేలు అధికారులకే సమర్పించారు. అయితే ఇప్పుడు మరోసారి సదరు ప్రజాప్రతినిధికి తెలియకుండా మరోసారి పార్లమెంట్ కోసం అధికారులే ఇండెంట్ పెట్టడం గమనార్హం.

కుదిరితే క్యాష్, లేకుంటే ఫోన్ పే

ఇక్కడి అధికారుల తీరు కుదిరితే క్యాష్ లేకుంటే ఫోన్పే అన్నతీరుగా ఉంది. ముందుగా నగదు ఇస్తే సరి. లేకపోతే ఫోన్ పే ద్వారా నగదు చెల్లించాలని ముక్కు పిండి వసూలు చేస్తున్నారు. ఇప్పటికైనా ఏపీవో నిర్వాహకం ఉన్నతాధికారులు తగుచర్యలు తీసుకోవాలని ఎఫ్ఏలు పలువురు బాధితులు కోరుతున్నారు.

భైరవకోనలో సీఐ పూజలు

విశాలాంధ్ర-సీఎస్‌పురం : జిల్లాలోని ప్రసిద్ధి గాంచిన పర్యాటక కేంద్రమైన భైరవకోనలో ఆదివారం పామూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం బీమానాయక్ భైరవకోనను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా సీఐ బీమా నాయక్ భైరవకోనలోని జలపాతాన్ని సందర్శించిన అనంతరం త్రిముఖ దుర్గాంబ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భైరవకోనలోని ప్రధాన అర్చకులు సీఐ బీమానాయక్‌కు తీర్థ ప్రసాదాలు అందజేసి పూలమాల, దుశ్శాలువాతో ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట స్థానిక ఎస్ఐ బి ప్రేమ్‌కుమార్ ఉన్నారు.

నేడు రక్త దాన శిబిరం

విశాలాంధ్ర-పామూరు : జనసేన పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని మండల కేంద్రమైన పామూరు పట్టణంలో రక్తదాన శిబిరమును నిర్వహిస్తున్నట్లు జనసేన పార్టీ మండల అధ్యక్షులు దర్శి ఏడుకొండలు ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం ఉదయం ఎనిమిది గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు స్థానిక పద్మావతి అతిథి గృహంలో రక్తదాన శిబిరమును నిర్వహిస్తామన్నారు. రక్త దాతలకు లక్ష రూపాయలు ప్రమాద బీమా ఇన్సూరెన్స్ పాలసీ చేయబడుతుంది. పలుచోట్ల మొక్కలు నాటుతా మన్నారు. కార్యక్రమంలో ఎన్‌డిఏ కూటమి నాయకులు, పవన్ కళ్యాణ్ అభి మానులు పాల్గొని విజయవంతం చేయాల్సిందిగా ఏడుకొండలు కోరారు.

ఏపీటీఎఫ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయుల నిరసన

విశాలాంధ్ర-దర్శి : ఏపీటీ ఎఫ్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఆదివారం దర్శి తాసిల్దార్ కార్యాల వద్ద జిల్లా అధ్యక్షులు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా జనార్ధన్ రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వం ఎన్నికల హామీలను నెరవేర్చలేదని ఈ కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు ఉద్యోగ ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని అన్నారు. పాత పెన్షన్ విధానాన్ని అమలు చెయ్యాలని అన్నారు. ఉపాధ్యాయులు రాఘవరావు, వెంకటేశ్వర్‌రెడ్డి, అమర శ్రీనివాసరావు, పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రేపు వైఎస్సార్ వర్ధంతి

విశాలాంధ్ర-కొమరోలు : దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్‌రెడ్డి వర్ధంతిని సోమవారం కొమరోలులోని రాజన్న భోజనశాలలో నిర్వహిస్తున్న ట్లుగా ఎంపీపీ కామూరి అమూల్య తెలిపారు. ఉదయం 10 గంటలకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, కావున మండలంలోని వైయస్సార్ సిపి నాయకులు, కార్యకర్తలు, వైయస్సార్ అభిమానులు పాల్గొనాలని తెలిపారు.

గన్నవరంలో అంకమ్మ - పోలేరమ్మ తల్లులకు పొంగళ్లు

విశాలాంధ్ర - యద్దనపూడి : మండలంలోని గన్నవరం గ్రామంలో ఆదివారం శ్రీ అంకమ్మ తల్లి -పోలేరమ్మ తల్లులకు, పొంగళ్ళు అత్యంత భక్తి, శ్రద్ధలతో నిర్వహించారు.తీవ్ర వర్షాభావం ప్రభావం తో గ్రామంలో ,పొంగళ్ళు నిర్వహించాలని గ్రామస్తులు నిర్ణయించారు. తప్పెట్లు, మేళాలతో గ్రామ సంచారం చేస్తూ గ్రామంలో మహిళలు పొంగళ్ళు, సద్ది తీసుకొని ఊరేగింపుగా పోలేరమ్మ దేవాలయంకు వెళ్లి

భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. గ్రామంలో ఉన్న బొడ్డు రాయి, అంకమ్మ తల్లి మా లక్ష్మమ్మ తల్లి గ్రామ దేవతలకు పూజలు నిర్వహించి సద్ది పొంగళ్ళు తో అమ్మ వాళ్లకు మొక్కులు చెల్లించి, అనంతరం తీర్థప్రసాదాలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ దేవాలయ కమిటీ పెద్దలు నర్రా దేవసహాయరావు, ధూళిపాళ్ల కుమారస్వామి, సోమేపల్లి బాబు, సోమేపల్లి మునలయ్య, సోమేపల్లి నరసింహారావు, గొట్టిపాటి సతీష్ కుమార్ ,దేవగిరి అబ్బిరెడ్డి, దేవగిరి వీరారెడ్డి , కొల్లా పిచ్చయ్య, దేవగిరి నాగిరెడ్డి, దూళిపాళ్ల హరిబాబు, ప్రత్తిపాటి సాంబయ్య, గుంటుపల్లి రాంబాబు, అరే వీరారెడ్డి, చెరుకూరి నాగేశ్వరరావు ఇంకా మహిళ భక్తులు పాల్గొన్నారు.